ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

ఆగస్టు 28, 2005

కత్తి దూసిన వాడు
కరుణాసముద్రుడైన వేళ

Entered

అమ్మాయిలూ... 'లవ్'తో జాగ్రత్త



నిండుగా నాగార్జునసాగరం

28.8.2005 నుంచి
3.9.2005 వరకు

హ్యాపీ బర్త్‌డే

ఐ. లహరిచౌదరి
3సం॥, 28.8.2002
బేబి-శేఖర్
గోపాలరావుపేట-ఖమ్మం

సందీప్
9సం॥, 28.8.1996
నాగమణి-సత్యనారాయణ
ఉక్కునగరం-విశాఖ

శ్రిత
1సం॥, 28.8.2004
ప్రసన్న-అరుణ్‌సాగర్
హైదరాబాద్

ఎన్. శ్రావణి
ఆగస్టు-28
సత్యవతి-యాదగిరి
మిర్యాలగూడ-నల్లగొండ

జి. స్వర్ణబిందు
2సం॥, 28.8.2003
మరియమ్మ-సైమన్
నాయుడుపాలెం-ప్రకాశం

కె. లిఖిత
3సం॥, 28.8.2002
రాజేశ్వరి-కె.వి.రమణారెడ్డి
మార్కాపురం-ప్రకాశం

డి. ప్రవీణ్
5సం॥, 28.8.2000
రాణి-వరప్రసాద్
రాణిగారితోట-విజయవాడ

స్పందన
6సం॥, 29.8.1999
లక్ష్మి-శ్రీనివాసరెడ్డి
వైరా-ఖమ్మం

ఎ. లెనిన్
3సం॥, 29.8.2002
శోభ-రాజారామ్
ఫతేఖాన్‌పేట-నెల్లూరు

వి. రంగశ్రావణి
3సం॥, 31.8.2002
కోటమ్మ-వెంకటరంగయ్య
కంభం-ప్రకాశం

కె. సింధు
3సం॥, 28.8.2002
మమత-ప్రవీణ్
సిద్ధార్థనగర్-గుంటూరు

జితశ్రీ
4సం॥, 20.8.2001
వెంకటలక్ష్మి-మహతీశంకర్
అంకమ్మనగర్-గుంటూరు

మహీద్
7సం॥, 1.9.1998
సల్మార్‌బేగం-షుకూర్
ఆత్మకూరు-నెల్లూరు

ఎ. శ్రీజ
2సం॥, 1.9.2003
కవిత-శేఖర్
అచ్చంపేట-మ॥నగర్

కె.తనూజ
2సం॥, 1.9.2003
హేమలత-చంద్రశేఖర్
లింగాల-మ॥నగర్

జి. సమీర
3సం॥, ఆగస్టు-2002
సుజాత-నరసింహారావు
విజయవాడ-కృష్ణా

వి. అనుదీప్‌సత్యసాయి
6సం॥, 2.9.1999
అనురాధాదేవి-మురళీకృష్ణ
చీడిగ-తూ॥గో॥

వెస్లీ ఇమానుల్
10సం॥, ఆగస్టు-1995
జీవనజ్యోతి-థామస్
కాకినాడ-తూ॥గో॥

జె. జ్యోతిబసు
7సం॥, ఆగస్టు-1998
పోశమ్మ-హనుమంతు
ధర్మన్నగూడ-రంగారెడ్డి

సిహెచ్. చరణ్
3సం॥, ఆగస్టు-2002
రాణి-సురేష్
కామాటివీధి-నెల్లూరు

వి. సన్ని
1సం॥, ఆగస్టు-2004
అనిత-మల్లేష్
కొత్తపల్లి-నర్సాపూర్

అనంతరామ్
నాగరాజ-కృష్ణమోహన్
యడ్లపాడు-గుంటూరు

జి. ప్రజ్వల్
1సం॥, ఆగస్టు-2004
మాసమ్మ-రత్నయ్య
వనపర్తి-మ॥నగర్

పి. వినయకుమార్
4సం॥, 2.9.2001
లక్ష్మి-ముత్యాలు
దేవరకొండ-నల్లగొండ

జి. శిరీష
5సం॥, ఆగస్టు-2000
సూర్యకుమారి-కాళీకృష
గణపవరం-ప॥గో

వై. భావన
1సం॥, ఆగస్టు-2004
పరమేశ్వరి-యాదవ్
ముషీరాబాద్-హైదరాబాద్

మనోజ్ఞ
విజయలక్ష్మి-హనుమంతరెడ్డి
మంగళగిరి-గుంటూరు

ఎ. నితీష్
4సం॥, ఆగస్టు-2001
సుజాత-కృష్ణ

పి. సువర్ణలత
9సం॥, 30.8.1996
కాగిత-విశాఖ

డి. రిషిత
1సం॥, ఆగస్టు-2004
శాంతి-శ్రీనివాస్
రాళ్లవాగుతండ-నల్లగొండ

ఈ వారం అతిథి

మన అతిథి గురించి...

పేరు :	వకుళాభరణం లలిత
పుట్టిన ఊరు :	నెల్లూరు
తేదీ :	ఎం ఏ లిటరేచర్, బి. యిడి. ఎం ఫిల్. పిహెచ్‌డి
వృత్తి :	సెంట్రల్ యూనివర్సిటీ విజిటింగ్ ఫాకల్టీ, ప్రస్తుతం జోగినీ వ్యవస్థ, పడువువృత్తి పై పరిశోధన చేస్తున్నారు.
నచ్చిన వ్యక్తులు:	దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఎల్విన్, హైమన్‌డార్ఫ్, వెన్నెలకంటి రాఘవయ్య
నచ్చని అంశం :	స్త్రీలపై హింస

ఇంటిపనులతో సతమతమౌతూ భర్తల కంటే ఎక్కువ పనిచేసే భార్యల చాకిరికి నేటి పురుషాధిక్య సమాజంలో విలువలేదు. ఇంటిచాకిరితోపాటు భర్తకు, బిడ్డలకు సేవలు చేస్తున్నారు. ఆ స్త్రీలకు ఇటు సమాజంలో, అటు ప్రభుత్వ వ్యవహారాల్లో గుర్తింపు లేదు. "స్త్రీలలో 27శాతంమంది లేబర్ మార్కెట్లకు వెళ్లి తమ జీవనభృత్యాన్ని ఆర్జిస్తున్నారని 'జెండర్ అండ్ పావర్టీ ఇన్ ఇండియా' అనే ప్రపంచ బ్యాంకు రిపోర్టులో కూడా రాసి ఉంది. స్త్రీలు చేసే పనుల్లోని శ్రమభారం, పనివత్తిడి వైవిధ్యం వంటి విషయాలు ఎన్నో సర్వేల ద్వారా వెలుగు చూశాయి.

సాంకేతికమార్పులు శరవేగంతో చోటుచేసుకుంటున్న నేటి విజ్ఞానాత్మక ప్రపంచంలో స్త్రీలు నిరాదరణకు గురవుతూనేవున్నారు. ప్రపంచజనాభాలో చదువుకు నోచుకోనివాళ్లు తొంభై కోట్లకు పైగా వుంటే, వారిలో మూడింట రెండు వంతులు స్త్రీలు. మగపిల్లల కంటే ఆడపిల్లల్లోనే జీవశక్తి అధికమనుకుంటే, అధికసంఖ్యలో మరణిస్తున్న బాలికల సంఖ్యనేమని అర్థం చేసుకోవాలి? 'సమానమైన పనికి సమాన వేతనం' ఆర్థికసూత్రం అమల్లో ఉన్నా, అది నేతిబీరకాయ మాత్రమే! ఉద్యోగభద్రత లేదు, సాంఘికభద్రత లేదు, నిర్ణయాత్మక పాత్రలేని ఆర్థిక విధానాల రూపకల్పన, పెనుగులాటలో కూరుకుపోయిన మహిళల రాజీపోరాటాలు...ఇవన్నీ అసమానతకు నిదర్శనాలు.

సాంఘికజీవితంలో మహిళల స్థితిగతులు అధ్వాన్నంగా వున్నాయని వేరుగా చెప్పనవసరం లేదు. ప్రసవానికి ముందే తల్లిగర్భంలో ఆరంభమయ్యే అసమానత కడవరకూ కొనసాగుతూనే ఉంటుంది. బాల్య వివాహాలు, వరశుల్కాలు, సమ్మతితో సంబంధంలేని వివాహవ్యవస్థ, కుటుంబ, లైంగిక వేధింపులు, వావివరసలూ-వయస్సుతో నిమిత్తంలేని అత్యాచారాలు, యజమానుల పెత్తందారీతనం, సాంప్రదాయ సంకెళ్లలో బిగుసుకుపోతున్న వితంతు జీవితాలు,

అవిశ్రాంత పోరాటమే ఊపిరి...!

గౌరవాన్నీ-ఆదరణను కోల్పోతున్న వృద్ధాప్యం, పునరావృతమౌతున్న సతీసహగమనాలూ-శక్తివుపాసనలు, అట్టడుగు వర్గాల స్త్రీలపై కొనసాగుతున్న దౌర్జన్యకాండ, వీటన్నిటికి తోడు పేదరికం, అజ్ఞానం, అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్న మహిళల జీవితం బాగుపడేదెప్పుడు? సమానత్వం సిద్ధించేదెప్పుడు?

రాజకీయరంగంలో స్త్రీలకు నిర్ణయాత్మక పాత్ర కొరవడింది. ప్రభుత్వాలు మారినా, పార్టీలు మారుతున్నా చట్టసభల్లో రిజర్వేషన్‌కు నోచుకోని రాజకీయ సాధికారత, మహిళల యెడల పురుషాధిక్య రాజకీయ పెత్తనానికి నిలువెత్తు నిదర్శనం.

మత, కులపరమైన ఆంక్షలు స్త్రీలపై తొలగిపోవాలి. మూఢనమ్మకాలు, సాంప్రదాయాల కట్టుబాట్ల నుంచి బయటపడినప్పుడే విముక్తి సిద్ధిస్తుంది. అంతవరకూ స్త్రీలకు అవిశ్రాంత పోరాటమే ఊపిరికావాలి.

వకుళాభరణం. లలిత

ఈ సంచికలో...

టపా ... 2
టర్నింగ్‌పాయింట్ 4
సలహాలు ... 5
ఇంటి సంగతులు ... 6
నేర్చుకుందాం..రా! ... 7
క్యాంపస్ చాట్ ... 10
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
తెంగ్లీషు ... 20
ఓ ఊరి కథ ... 21

సీరియల్ 8
మాధవి

ఇంకా,,,


మనసా తెలుసా 3
అమ్మాయిలూ 'లవ్'తో జాగ్రత్త

గుండెల నిండుగా..
కథ ... 18


ఆరోగ్యం ... 17
పప్పెట్ ఇంటర్వ్యూ ... 19
అవీ... ఇవీ 22
విజ్ఞానవీచిక ... 23
కొత్త పుస్తకాలు ... 24

స్వాతంత్ర్యం కోసం మేం కూడా...

'స్నేహ' ముఖచిత్రం ముచ్చటైన మూడురంగులతో మామ్ముందుంది. 'అట్టమీది కథ'లో 'ఆడపిల్లంటే అణిగిమణిగి ఉండటమే కాదు. మగవారితో కూడా సమానహక్కుని పొందాలి!' అని సగర్వంగా రుజువు చేసింది. స్వాతంత్ర్యం కోసం పాటుపడ్డ వీరవనితలను, తెలుగు బిడ్డలను నేటి యువతరానికి మరోసారి గుర్తుచేశారు. ఈ రోజుల్లో స్త్రీలపై అత్యాచారాలు, వరకట్న వేధింపులు గృహహింస మొదలైనవి సాధారణమైపోయాయి. "భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు. నేను నాదేశాన్ని ప్రేమిస్తున్నాను" అని చేసిన ప్రతిజ్ఞలు అలాగే మిగిలిపోయాయి. ప్రతి ఒక్కరూ ఆడపిల్లలకు విలువివ్వాలి. ప్రతి ఆడపిల్లనూ భరతమాతగా చూడాలి. వారిపట్ల సహృదయంతో మెలగాలి. వారికి మగవారితోపాటు సమానహక్కునివ్వాలి. నిజమైన స్వాతంత్ర్యం అంటే ఇదే అని ప్రకటించాలి. 'అట్టమీది కథ'ను అర్థవంతమైన రీతిలో ప్రచురించిన సంపాదకుని నా హృదయపూర్వక వందనాలు.

కర్రా వరప్రసాద్, యలమర్రు కండ్రిక, కృష్ణా

సుత్తివేలు వేదాంతం

అడగనిదే అమ్మయినా సరే అన్నం పెట్టదు. ఇది సినిమా రంగంలోనూ నిత్య సత్యం! సమయసూర్తి గలవాళ్లు వృత్తినే దైవంగా నమ్ముకున్న వాళ్లూ సినిమా లోకంలో పడరాని పాట్లు పడుతుంటారు. స్వయంకృతాపరాధాల వల్ల ఎందరో నటీనటులు కనుమరుగవుతున్నారు. మరెందరో నటీనటుల, సాంకేతిక నిపుణుల, దర్శకనిర్మాతల పరిస్థితి దీనాతిదీనంగా తయారైంది. ఈ వారం 'సినిమా కబుర్లు'లో 'విషాదం నాకు సంతోషం మీకు' అని సుత్తివేలు చెప్పిన సినిమా వేదాంతం ఇది ముమ్మాటికి నిజం. ఈ అనుభవాన్ని ప్రతి ఒక్కరూ నెమరేసుకోవాలి. 'ఎవరోవస్తారని ఏదోచేస్తారని ఎదురుచూసి మోసపోకుమా!' అని మహాకవి శ్రీశ్రీ ముందుగానే ఊహించాడు. వృత్తి రిత్యా ప్రేమగీతాలు రాసిన కలంతోనే భావోద్వేగ గీతాలు, మానవాళి మేలుకొలుపు గీతాలు రాయవలసొచ్చింది. కళాకారుడికి పోటీతత్వం మంచిదేకాని, తమ పోటీ నిలుపుకోవడం కోసం తోటి కళాకారున్ని తక్కువ చేసి ప్రచారం చెయ్యడం మంచి ప్రముఖుల దగ్గర సొంత డబ్బా కొట్టుకోవడం వంటివి అవగాహనాలోపాలకు దారితీస్తాయి. దీనివల్ల ప్రతిభగల కళాకారులకు అవకాశాలు చేజారిపోతాయి. వారనేక ఇబ్బందులెదుర్కోవలిసి వస్తుంది.

జె. సుధాకర రావు, కాకినాడ, తూ.గో.

టపా

టర్నింగ్ పాయింట్

'స్నేహ' అనుబంధంలో వచ్చిన 'మహాత్ముడిగా మార్చిన రైలు', 'నాటి బుద్ధుని కొండే ఈ బొజ్జన కొండ' అనే వ్యాసాలు చాలా బాగున్నాయి. అయితే కానీ, అది ఊరుకాదు. బొజ్జనకొండ అనే చారిత్రక ప్రదేశముంది. గమనించగలరు.

25 సంవత్సరాలు పాఠకుల సేవలో ప్రయాణించి ఈ నెల 21న ప్రధాని, ముఖ్యమంత్రి వంటి అతిరథ మహారథుల సమక్షంలో రజతోత్సవ వేడుకలు జరుపుకున్న ప్రజాశక్తికి అభినందనలు.

పెంటకోట పూర్ణచంద్రరావు, గవరపాలెం, అనకాపల్లి

ఆదివారంకోసం ఎదురుచూసేంతగా...

'స్నేహ' మాకెంతో నచ్చింది. ఈ శీర్షిక ముఖ చిత్రం పేజీ ఎంతో ఆకట్టుకుంది. మన త్రివర్ణ పతాకం ముఖ చిత్రంలో చోటుచేసుకోవడం చాలా బాగుంది. కథ, ఇంటి సంగతులు బాగున్నాయి. 'స్నేహ' మాకెంత బాగా నచ్చిందంటే మా స్నేహితులందరమూ ఆదివారం కోసం ఎదురుచూసేంతగా. మీ పత్రికకు ఇంకా అభివృద్ధి చెందాలని, మంచి పేరు రావాలని కోరుకుంటూ....

జె. శ్రావణి, పాల్వంచ

విజ్ఞాయదాయకం

వారం వారం 'స్నేహ' మేగజైన్ శీర్షికలు మంచి స్పందనను కలిగిస్తున్నాయి. ప్రతి శీర్షికా విజ్ఞాన దాయకంగా ఉంది. కవితలను ప్రచురిస్తే బాగుంటుంది. విజ్ఞానానికి సంబంధించిన విషయాలను ఇంకా ప్రచురించగలరు. కవితలను, కళాకారులను పరిచయం చేయాలండి. విజ్ఞానదాయకమైన విషయాలను తెలిపే శీర్షికలు పాఠకలోకాన్ని రంజింపజేస్తున్నాయి. కథలు, శీర్షికలు చాలా బాగా నచ్చాయి.

ఎమ్.నర్సింగరావు, హన్మకొండ, వరంగల్

అమెరికా బిజీలైఫ్‌లోనూ చదువుతున్నాం

ఎడిటర్ గారూ...అమెరికా లో నిత్యం బిజీగా ఉంటున్నా మేం ఇంటర్నెట్ పేజీల్లో ప్రజాశక్తి రెగ్యులర్‌గా చదువుతున్నాం. "ఇదేమి ఇల్లురా బాబూ" రచన, ఇంటి సంగతులుగా చదివాం. బాగుంది. ఇక్కడున్న మా మిత్రులం అందరం చదువుతున్నాం.

పూర్ణ, చైతూ, రవి, శివ, లక్ష్మణ్, బాల్టిమోర్, మేరీల్యాండ్ స్టేట్, అమెరికా (ఇ-మెయిల్ ద్వారా)

చాలా సంతోషకరం

'స్నేహ' అనుబంధాన్ని ఆధునీకరించి తీసుకురావడం చాలా సంతోషకరం. దీనిలో వస్తున్న శీర్షికలు చాలా బాగున్నాయి. ఇది 'ప్రజాశక్తి' అభివృద్ధికి చాలా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం.

అయితే 'స్నేహ'లో రాజకీయ కార్టూనులను ముద్రించకపోవడం చాలా లోటుగా ఉంది. దీన్ని భర్తీచేయగలరని ఆశిస్తున్నాం.

ఓ పాఠకుడు, శ్రీకాకుళం

సంచికకు హైలెట్

త్రివర్ణ పతాక! అశోక చక్రం మధ్యగా (అ)స్వాతంత్ర్యం కోసం మేం కూడా...అంటూ రోదిస్తున్న మహిళా మణులని చిత్రించడమే ఈ సంచికకు హైలేట్! పాఠకులు యోచించేదిశగా శోధించడమే ఈ ప్రయోగం!

సరే! ఏది ఎలా ఉన్నా ఈ సంచికతో వచ్చిన విశేషాలన్నీ పాఠకులను ఆనందపరచడంతో పాటు ఆలోచింపజేశాయి. ముఖ్యంగా 'మహాత్ముడిగా మార్చిన రైలు' మనదేశ స్వరాజ్యానికి బీజం వేయడం వాస్తవమే! అయితే నేటి మన అవినీతి భారతావనికి అంతమెప్పుడు? ఎలా?

సిరిపురపు రామకోటేశ్వర రావు, ఎకినేపాడు

మనసా... తెలుసా?

యువతీయువకులు ఒకరికొకరు సహజంగానే దగ్గరవుతారు. అందుకు తమ దగ్గర తర్కబద్ధమైన సమంజసనీయత కనబడాలని అనుకుంటారు. దానికి తేలికగా లభించే "ప్రేమ" అనే పదాన్ని తగిలిస్తారు. తమ మధ్య ఏర్పడే అసలైన మనోభావాల అంతర్యం ఏమిటో అందుకు ఎటువంటి చర్యలు చేపట్టాలో తెలియక అయోమయ పరిస్థితికి లోనవుతారు. వారికి భిన్న రకాల ప్రేమలను అర్థంచేసుకునే మానసిక పరిపక్వత ఉండదు. అలాంటి పరిస్థితుల్లో పెద్దల బాధ్యత ఎలా ఉండాలి ? టీనేజ్ ప్రేమికులను ఎలా మేనేజ్ చేయాలి.

హిప్నో కమలాకర్

కౌన్సిలింగ్ సైకాలజిస్ట్

పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్

అమ్మాయిలూ 'లవ్' తో జాగ్రత్త

టీనేజ్ పిల్లలతో వేగలేకపోతున్న ఏ తల్లిదండ్రులను ప్రశ్నించినా "వాడికి ప్రేమేమిటండి ఇదంతా ఆకర్షణ అంతే" అని తేలికగా కొట్టి పారేస్తారు. ఈ మాట విన్న యువతీ యువకులు తమ ప్రేమ చాలా విలువైనది అని చెప్పడం కోసం కొండలు, గుట్టలు ఎక్కి సూసైడ్ స్పాట్‌లకు పోయి ఆత్మహత్యలకు పాల్పడతారు. కొందరు ఒకేచోట చేతిలో చేయి వేసుకుని నదీప్రవాహంలోకో, సముద్రంలోకో దూకితే, మరి కొందరు వేరు వేరు ప్రాంతాలలో ఏకకాలంలో టైమ్ పెట్టుకొని మరీ ఈ ఆత్మహత్య ప్రయత్నాలను చేస్తారు. ఇలాంటి సీన్‌లకు సినిమాప్రభావాలూ తోడవుతున్నాయి. తల్లిదండ్రులు భావిస్తున్నట్లుగా ఇది కేవలం ఆకర్షణ అని అనుకోవాలా లేక యుక్తవయస్కులు తలపోస్తున్నట్లుగా అద్భుతమైనది అని భావించాలా తేల్చుకోలేని పరిస్థితి వస్తుంది. అందుచేత పెద్దలు చెప్పే ఆకర్షణ, పిల్లలు వాదించే లోతైన ప్రేమ నడుమ ఇతర రకాల ప్రేమలు ఏమైనా ఉన్నాయా? ఉంటే మన పిల్లల మధ్య ప్రేమ పేరుతో ఏర్పడుతున్న వ్యవహారాలను అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. అందుకు ప్రేమలో రకాలను సంక్షిప్తంగా వివరించడం అవసరం అవుతోంది.

కల్పిత మనోభావాలతో నిత్యం పలు రకాల ఆలోచనలకు గురయ్యే టీనేజ్ యువతీ యువకుల మధ్య "రొమాంటిక్ లవ్"కు చెందిన మనోభావాలు ఏర్పడం సహజం. బ్రాండ్యన్ అనే శాస్త్రజ్ఞుడు ప్రేమను, "తీవ్రంగా వాంఛించే, ఆధ్యాత్మిక ఉద్వేగలైంగిక కలయిక" అని అన్నాడు. ఆధునిక మనస్తత్వవేత్త డోరతి టెన్నోవ్ కాల్పనిక ప్రేమను చాలా సింపుల్‌గా "దగ్గరవ్వడం"గా వర్ణించటం జరిగింది. ప్రేమ బారిన పడటం, ప్రేమలో మునిగిపోవడం, ఈ భావనలో ఒకరి ఆలోచనలు ఒక వ్యక్తి చుట్టూనే కేంద్రీకరింపబడ్డం జరుగుతుంది. ఇది ఒక అబ్‌సెషన్ లాంటిది. జాన్ అటాన్ లీ అనే సామాజికవేత్త ఈ "దగ్గరవడం" అనే ప్రేమ ప్రధాన రూపాలను వర్గీకరించాడు. వాటికీ గ్రీకు, లాటిన్ పదాల పేర్లను పెట్టాడు. అనేక ప్రేమ సంబంధాలు ఈ ఆరు రకాలలో ఏ రెంటి సమ్మేళనమో, అయివుంటుందని ఆయన వక్కాణించారు.

ఇగ చూస్కోండ్రి...గీ ప్రేమలెన్ని రకాలో...!

<u>ఈరోస్ :</u> ఈ రకానికి చెందిన ప్రేమ కేవలం భౌతిక ఆకర్షణ మాత్రమే. మనం సైకాలజీలో, కామోద్రేకాన్ని తెలిపే ఎరోటిక్ అనే పదం కూడా ఈరోస్ అంటారు. కామాకర్షణ మాత్రమే తీవ్రమైన లైంగిక అయిస్కాంతతత్త్వము. "లీ" చెప్పే దాని ప్రకారం ఈ రకమైన ప్రేమ రాజుకోవటం చాలా త్వరగా జరుగుతుంది. అలాగే త్వరగా ఆరిపోతుంది కూడా. ఇది ఎక్కడో చాలా అరుదుగా మాత్రమే స్థిరమైన బంధాలకు దారితీస్తుంది.

<u>లూడస్ :</u> ఇది ఒక ఆటలాంటి ప్రేమ. చాలా తాత్కాలికమైనది. ఈ రకానికి చెందిన ప్రేమలో పడ్డ ప్రేమికులు ఇద్దరూ దీనిని సరదాగా తీసుకుంటారు. వీరి మధ్య గాఢమైన ఒప్పందాలేం వుండవు. అనేక మందిని మారుస్తారు. ఏ ఒక్కరి మీద ఆధారపడరు. ఈ రకమైన ప్రేమలో సంభోగం, ఒద్దిక, ఒప్పందాల కన్నా, ఎక్కువ సరదా అయినదిగా వుంటుంది. బస్‌స్టాప్ లవ్ అన్నమాట!

<u>స్టార్జ్ :</u> ఈ కోవకు చెందిన ప్రేమ, ఆహ్లాదకరమైనది. అనురాగపూరితమైనది, నెమ్మదిగా, స్థిరంగా, ప్రేమజ్వరం ప్రకంపనం లేదా సరదా కానటువంటి ప్రేమబంధానికి దారి తీస్తుంది. ఇది సాధారణంగా స్నేహితుల మధ్య ఏర్పడుతుంది. కానీ వీరికి ఈ ప్రేమభావన ఎక్కడ మొదలైందో అర్థం కాదు. ఇది స్థిరమైనది. సంక్షోభాన్ని ఎదుర్కొనే శక్తిని కలది. అయితే ఇందులో నాటకీయమైన వలపుకు తావులేదు.

<u>మేనియా :</u> ఈ కోవకు చెందిన ప్రేమ పైన చెప్పుకున్న 'స్టార్జ్' ప్రేమకు పూర్తిగా విరుద్ధమైనది. ఇది తుపాను లాంటిది. ఈ ప్రేమలో పిచ్చితనం, ఉద్రేకం ఉంటాయి. ఈ ప్రేమలో వున్న వ్యక్తులు, శక్తివంతమైన వాంఛలతో ప్రేరేపితులౌతారు. అవతల వ్యక్తిపట్ల దృష్టి మరింత గాఢంగా కల్గి ఉండడం, అవతల వ్యక్తి సమక్షాన్ని ఎక్కువగా ఎదురుచూస్తుండటం జరుగుతుంది, తద్వారా ఆకాంక్ష పెరిగిపోతూంటుంది. ఈ కోవకు చెందిన ప్రేమికులు, ఎక్కితే పారవశ్యపు

శిఖరాలను గబగబా ఎక్కేయటం, లేదా నిరాశా లోయల్లోకి జారి పోవడం గానీ చేస్తారు. ఈ ప్రేమ, చక్రాల మీద దొర్లడం లాంటిది ఈ మిట్ట పల్లాలు, అమితోత్సాహం మనిషిని కుదిపేస్తాయి. ఒక రకంగా మన సినిమా "ఉపేంద్ర" టైపన్నమాట! ఆ ఒక్క సినిమాయేంటిలేండి. దాదాపు తెలుగు, హిందీ సినిమా ప్రేమ హీరోల ద్వారా మనకు అందే "వైలెంట్ లవ్/లవ్వర్" నమూనా అదేమరి!

<u>ప్రాగ్మా :</u> ఇది సమతుల్యమైన, ఆచరణయోగ్యమయిన ప్రేమ. ఈ కోవకు చెందిన ప్రేమికుడు తనకు సరిగ్గా సరిపోయే తగిన జత కోసం అన్వేషిస్తాడు. తనకు తగిన అంశాలు వున్న అమ్మాయి దొరికినట్లయితే... పరస్పర ఒప్పందం కుదిరితే... ఈ ప్రేమ తప్పక అభివృద్ధి చెందుతుంది.

<u>ఎగర్ :</u> ఈ కోవకు చెందిన ప్రేమ, సాంప్రదాయక క్రైస్తవ మతం ప్రవచించిన ప్రేమ. ఫలాపేక్ష లేనిది, ఓర్పుకలది, దయకలది. ఇట్లాంటి లక్షణాలు గల్గిన ప్రేమ ఎక్కడా లేదని "లీ" అంగీకరించారు. కాబట్టి ఇది వాస్తవికమయినది కాదు. ఆదర్శవంతమైనది మాత్రమే. ఒకే విధమయిన ప్రేమ యత్నాలు, ఒకే విధమైన నిర్వచనం పాలు పంచుకున్న ఇద్దరిలో సంతృప్తికరమైన ప్రేమ ఏర్పడగలదని "లీ" అభిప్రాయపడ్డారు. 'మేనియిన్' ప్రేమికుడు తనలో వాంఛల తీవ్రతను, బంధనకు గురైల్యూడిక్ ప్రేమికునిలా ప్రయత్నాలు మొదలెడతాడు. ఒకే రకానికి చెందిన ఇరు ప్రేమికులు పోటీపడే పరిస్థితి ఉన్నందున, ఒక వ్యక్తి యొక్క ప్రేమ తీరు, మార్పులేకుండా వుంటుందన్న గ్యారంటీ లేదు. మూర్తిమత్వం, అవసరాలు, గతానుభావాలను బట్టి ఒక ప్రేమయొక్క ధోరణి ఆధారపడి వుంటుంది. గతంలో ఉపయోగపడకపోయినా ప్రేమ యొక్క ధోరణిని వదిలి పెట్టేస్తాం కూడా. పొరబాట్ల నుండి మనం పాఠాలను నేర్చుకునే మనస్తత్వం కలవారం కాబట్టి గత పాఠాలను దృష్టిలో పెట్టుకొని, ఆ పాత టెక్నిక్‌ను తిరిగి ప్రయోగించం.

కాబట్టీ మై డియర్ యంగ్ గర్ల్స్... "లవ్-లవర్" ను జాగ్రత్తగా అంచనా వేసుకోవాలి మరి!

టర్నింగ్ పాయింట్

వకుళాభరణం రామకృష్ణ

బిడ్డల్ని పొగొట్టుకున్న తల్లులు, పతుల్ని కోల్పోయిన సతులు, ఎందరెందరో అశోకుడి మస్తిష్కంలో కదలాడారు. హింసను, యుద్ధాలను త్యజించి, అహింసను తన పరిపాలనా పతాకగా ప్రకటించాడు. ఇక యుద్ధాలు చేయబోనని శపథం చేశాడు. అశోకుడి జీవితంలోనే కాక, భారతదేశ చరిత్రలోనే ఇదొక గొప్ప మలుపు ఎలా అయిందో తెలుసుకోవాలనుందా ? అయితే చదవండి.



కత్తిదూసినవాడు కరుణాసముద్రుడైన వేళ

భారతదేశ చరిత్రలో మొట్టమొదటి సామ్రాజ్యాన్ని స్థాపించిన ఘనత సూర్యవంశానికి దక్కుతుంది. చంద్రగుప్తమౌర్యుడు దీనికి చక్రవర్తి. చంద్రగుప్తుడి తర్వాత అతడి కుమారుడు బిందుసారుడు 25 సంవత్సరాలు పరిపాలించాడు. బిందుసారుడి కుమారుడు అశోకుడు క్రీ.పూ. 268లో సింహాసనాన్నధిష్టించాడు. అతిపెద్ద సామ్రాజ్యం. ఉత్తర, మధ్యభారతాలతో సహా అఫ్ఘనిస్తాన్ దాటి దాదాపు మధ్య ఆసియా వరకూ విస్తరించింది. మౌర్య సామ్రాజ్యానికి దక్షిణంగా, ఆగ్నేయంగా వున్న కళింగ రాజ్యాన్ని కూడా ఆక్రమించారు. కళింగతీరంలోని రేవుపట్టణాలపై ఆధిపత్యాన్ని సాధించి, విదేశీవాణిజ్యం ద్వారా ఆశోకచక్రవర్తి ఆర్థికంగా లబ్ది పొందాలనుకున్నాడు. అంతేకాదు ఆ కళింగ రాజ్యం సంపన్నవంతమైంది కూడా.

అశోకుడు పరిపాలనకొచ్చిన తొమ్మిదవ సంవత్సరంలో కళింగపై దండెత్తాడు. కళింగ ప్రజలు వీరోచితంగా పోరాడి ఓడిపోయారు. అనతికాలంలో తానూహించని రీతిలో, సునాయసంగా విజయం లభించింది. దీంతో దక్షిణ భారతదేశంలో ఒక చిన్న ప్రాంతం తప్ప దేశం మొత్తం అశోకుడి అధీనమైంది. అయితే, ఈ యుద్ధ విజయం అశోకుడికి హర్షం కలిగించలేదు. మనసులో అశాంతి, హృదయంలో ఆవేదన, కరుణతో నిండిన అశోకుడి కళ్ళ నుండి దుః ఖాశ్రువులు. కొన్ని లక్షల మంది అసువుల బాశారు. ఒక లక్ష మంది క్షతగాత్రులైనారు. ఒకట్నిర లక్ష మంది యుద్ధ బందీలుగా పట్టుబడ్డారు. ఆ సువిశాల యుద్ధ మైదానంలో జరిగిన మారణహోమాన్ని తిలకించి, తీవ్రమైన మనస్థాపానికి గురయ్యాడు. ఆ రణక్షేత్రంలో శవాల కుప్పల మధ్య నుంచొని అశోకుడు భోరున విలపించాడు. మనమంతా దేని కోసం? యుద్ధ విజయాలు శాశ్వతమా? ఇంతమంది చనిపోయాక ఎవర్ని తాను పరిపాలించాలో దిక్కుతోచలేదు. ఈ హింస, ప్రతి హింసను ప్రేరేపించదా? తాను చేసిన దానికి ప్రతీకారంగా మరొకరు మరో యుద్ధం చేయారా? మళ్ళీ చావులూ, రక్తపాతమే కదా! శాంతి, అహింసలు, మానవ మనుగడలకే గాక, సకల ప్రాణికోటికి అవసరం కాదా? ఈ ప్రశ్నలతో పాటు బిడ్డల్ని పొగొట్టుకున్న తల్లులు, పతుల్ని కోల్పోయిన సతులు, ఎందరెందరో అశోకుడి మస్తిష్కంలో కదలాడారు. హింసను, యుద్ధాలను త్యజించి, అహింసను తన పరిపాలనా పతాకగా ప్రకటించాడు. ఇక యుద్ధాలు చేయబోనని శపథం చేశాడు. అశోకుడి జీవితంలోనే కాక, భరతదేశ చరిత్రలోనే ఇదొక గొప్ప మలుపు. ప్రపంచ చరిత్రలో ఇదొక అపూర్వ ఘటన. ఎందరో యుద్ధ వీరులు, గొప్ప చక్రవర్తులు సామ్రాజ్య నిర్మాతలుగా పేరొందారు. గొప్ప సైనిక విజయాన్ని సాధించిన తర్వాత యుద్ధాన్ని త్యజించిన మహా వీరుడు అశోకుడొక్కడేనని, చరిత్రకారులు అతణ్ని వేనోళ్ళ కొనియాడారు.

భేరీ ఘోషను ధర్మఘోషగా, యుద్ధ విజయానికి ప్రత్యామ్నాయంగా ధర్మ విజయాన్ని తన విధానంగా అశోకుడు ప్రకటించాడు. నైతికత, ధర్మ విశిష్టత సమ్మతంగా పరిపాలన సాగించాడు. మనుషులకే గాక, నోరు లేని మూగ జీవాలకు, వైద్య సదుపాయాలు కల్పించిన కారుణ్యమూర్తి అశోక చక్రవర్తి. తన వ్యక్తిగత జీవితంలో బౌద్ధాన్ని ఆచరించడమేకాక బౌద్ధమతాన్ని రాజ్యమతంగా ప్రకటించాడు. కానీ ప్రజలపై బలవంతంగా రుద్దలేదు. రాజ్యాన్ని, మతాన్ని విడదీసి మతాతీత లౌకిక పాలన సాగించాడు. సర్వమతసారాన్ని సంగ్రహించి, దాన్నే ధర్మంగా రూపుదిద్ది. ప్రజల ఆచరణకు ప్రతిపాదించిన మత సామరస్య పాలకుడు. ధర్మాచరణకు సామ్రాజ్యమంతటా శిలాశాసనాలు చెక్కించి, ధర్మసూత్రాలు వ్యాపింపచేసి, ధర్మ పరిరక్షణకు 'ధర్మ మహామాత్రులు' అనే అధికార్లని నియమించాడు. 'దేవానాం ప్రియ', 'ప్రియదర్శి' బిరుదులతో గణుతికెక్కిన అశోకుడు, బౌద్ధ మతాన్ని ఆసియాఖండమంతటా వ్యాపింపచేశాడు.



మళ్లీవాటా అడుగుతున్నారు

మా తాతగారికి నాలుగు కుంటల స్థలముంది. ఆయనకిద్దరు కొడుకులు. నేను చిన్న కొడుకు అబ్బాయిని. మా తాత చనిపోయి రెండు సంవత్సరాలవుతోంది. ఉన్న స్థలాన్ని మానాన్న, పెదనాన్న చెరిసగం పంచుకున్నారు. ఇప్పుడు మా పెద్ద నాన్న మా స్థలంలో తనకూ సగం వాటా కావాలంటున్నాడు. ఇవ్వకపోతే కోర్టుకెళతానని బెదిరిస్తున్నాను. కారణమడిగితే తాను తీసుకున్న రెండు కుంటల స్థలం తన డబ్బుతో కొనుకొన్నానని అబద్దాలాడుతున్నాడు. మా పెదనాన్న ప్రభుత్వోద్యోగి. మా నాన్న కూలి పని చేస్తాడు. ఇప్పుడు మేం ఏం చెయ్యాలి ? సలహా ఇవ్వగలరు.

రాజు,కరీంనగర్

ఆ నాల్గు కుంటల స్థలం మీ తాతాగారి పేరిట ఉంటే మీ నాన్నగారికి మరియు పెద్ద నాన్నగారికి సమాన వాటా హక్కు ఉంటుంది. మీరు ఆ ఆస్థి ఎవరి పేరు మీద ఉందనేది సరిగ్గా చెప్పి ఉంటే బాగుండేది. మీ పెదనాన్నగారి పేరిట ఆ రెండు కుటుంబాలు గాని ఉంటే అది అతడికే చెందుతుంది. కాని మీది అప్పట్లో సమిష్టి కుటుంబం సమిష్టిగానే కొన్నారని నిరూపించవలసి ఉంటుంది.

జి.ఎల్.నరసింహారావు,
హైకోర్టు న్యాయవాది

చెల్లని చెక్కు నేరమే

నేను పదవీ విరమణ చేసినప్పుడు వచ్చిన డబ్బులో నుండి కొంత నా కొడుకు తీసుకున్నాడు. అవసరమైనప్పుడు బ్యాంకు నుండి డ్రా చేసుకోమని తేదీ వేయని చెక్కు నా పేరిట ఇచ్చాడు. కొన్ని రోజులకు బ్యాంకులో విచారిస్తే అతని అకౌంటులో డబ్బులేదని చెప్పారు. ఈ విషయం అతనితో ప్రస్తావిస్తే, ప్రస్తుతం నా దగ్గర డబ్బు లేదన్నాడు. అతని ధోరణిచూస్తే డబ్బులిచ్చేలా లేదు. చెక్కు బ్యాంకులో జమ చేస్తే, డబ్బులేదని వాపసు వస్తుంది. ఆ తరువాత నేను అతనిపై ఏ కోర్టులో దావా వేయాలి? లక్ష రూపాయల దావాకు ఎంత ఖర్చు అవుతుంది? చెక్కు తప్ప ఎటువంటి రాతపూర్వకమైన ఆధారాలూ లేవు.

కె. కృష్ణయ్య, చిక్కడపల్లి, హైదరాబాద్

మీ అబ్బాయి మీకు లక్ష రూపాయలకు చెక్కు ఇచ్చి డబ్బుతీసుకున్నాడు. 'చెల్లని చెక్కు' ఎవరు ఎవరికిచ్చినా అది చట్ట ప్రకారం నేరమవుతుంది. ఆ చెక్కుపైన మీ అకౌంట్‌లో తీసుకుని మీకు రిటన్ అయినట్లు బ్యాంకు వాళ్ళు ఇచ్చే మెమోను జత చేస్తూ 15 రోజుల్లోపల మీరు లీగల్ నోటీస్ ఇప్పించండి క్రిమినల్ కోర్టులో కేసు వేసినట్లయితే అతడికి శిక్ష మరియు జరిమానా కూడా విధించబడుతుంది. మీ నివాస పరిధిని బట్టి నాంపల్లి క్రిమినల్ కోర్టు పరిధిలోకి వస్తుంది. సివిల్ దావా వేయాలనుకుంటే సిటీ సివిల్ కోర్టులో వేయవలసి ఉంటుంది. సివిల్ దావాకు రూ. 5000/- వరకు ఖర్చు కాగలదు. మీరు కేసు వేయాలనుకుంటే 'చెక్కు' ఒక్కటి చాలు.



అమ్మేశాం

దామోదర్‌కు ఇద్దరు మగపిల్లలు. పదిహేనేళ్ళు వచ్చినా వాళ్ళకు చదువు అబ్బలేదు. అందుకని బడి మాన్పించి వ్యాపారంలోకి దించాలనుకున్నాడు.

ఓ రోజు భార్యచేత ఇరవై లడ్డూలు చేయించాడు. రెండు డబ్బాల్లో వాటిని సమానంగా పెట్టి కొడుకులకిచ్చాడు. "రూపాయికి" ఒకటి చొప్పున అమ్ముకు రండి అన్జెప్పి చిల్లర డబ్బులు ఉండాలని చెరో రూపాయి ఇచ్చాడు. ఇద్దరు ఊళ్ళోకి బయలుదేరారు.

సాయంత్రానికి తిరిగొచ్చారు. దామోదర్ ఆనందంగా ఎదురెళ్ళి, "లడ్డూలన్నీ అమ్మారా డబ్బులేవి?" అనడిగాడు ఆత్రంగా" ఖాళీ డబ్బాలు చూపించారు. చెరో రూపాయి తండ్రి చేతిలో పెట్టారు.

"అమ్మిన డబ్బులేవి?" అర్థంకాక అడిగాడు దామోదర్. "నాదగ్గరున్న రూపాయి తమ్ముడికిచ్చి నేనొక లడ్డు కొని తిన్నా, తర్వాత తమ్ముడు తన దగ్గరున్న డబ్బులు నాకిచ్చి లడ్డూలు కొనుక్కుతిన్నాడు. ఇలా ఒకరికొకరం అన్నీ అమ్ముకున్నాం" అని చెప్పాడు వారిలో పెద్దవాడు

- పెండెం జగదీశ్వర్

ఇంటి సంగతులు

పి. జ్యోతి

ఇరుగుపొరుగు వారిని పేరంటానికి పిలుస్తాం. ఇలాంటి సందర్భాల్లో హోదాలు మర్చిపోయి అందరితో కలిసిపోవాలి. అలాకాక "ముఖం చూసి బొట్టు" పెట్టినట్టుగా ఉండడమంటే ఏమిటో చూద్దాం...

ముఖం చూసి బొట్టు పెడతారా



"సీతూ! వచ్చావుటే. నీ కోసమే చూస్తున్నా ఇంకా రాలేదేమా అని. ఏడుకావొస్తోంది. ఒక్కరూ పేరంటానికి రాలేదు. చీకటిపడిన తర్వాత పసుపూ కుంకం పెట్టుకుంటే ఏం బావుంటుంది చెప్పు. అసలే పొద్దుటి నుంచీ చాకిరీ చేసి చేసి నా నడుం విరిగిపోయింది" అంది తులసి స్నేహితురాలు సీతతో.

"తులసీ! నీకు చాదస్తం బాగా పెరిగిపోయిందే బాబు. లేకపోతే ఏంటి చెప్పు వారం రోజులనుండి నిన్నూ నీ పనిని గమనిస్తూనే ఉన్నా. దులిపిందే దులపడం. కడిగిందే కడగడం. ఎప్పటికప్పుడు ఇల్లు శుభ్రంగా ఉంచుకుంటే ఇంత శ్రమ ఉండదు కదా" అంది సీత.

తులసికి ఉక్రోషమొచ్చింది.

"అంటే! నేను మామూలు రోజుల్లో ఇంటి పనులేవీ చేసుకోననేగా. అవున్లే స్కూల్లో పిల్లలకి చెప్పీచెప్పీ అలవాటైపోయుంటుంది. ఇహ నాకూ పాఠాలు చెప్పడం మొదలెట్టావన్నమాట" అంది తులసి.

"అదికాదు లేవే! అయినా తులసీ! ఏవిటే ఇదంతా. మీ ఇంట్లో చేస్తోంది పేరంటమేనా. ఈ ఏర్పాట్లు చూస్తుంటే సమావేశం నిర్వహిస్తున్నావేమో అని సందేహంగా ఉందే" అంది ఓ పక్కగా సోఫాలు మరోపక్కగా వేదికగా బల్ల మరో పక్క చాపలుండడం చూసి.

"అబ్బబ్బ! నీకన్నీ సందేహాలే. ఆ సోఫాలు కాస్త పెద్దింటి వాళ్ళకి, ఆఫీసర్ తరహా వాళ్ళకి, ఈ చాపలు మిగతా వాళ్ళకి"

"ఛఛ! ఏవిటిదంతా ఈ సోఫాలు లోపల పడేద్దాం పద. అన్నీ చాపలు పరు. అదే బెస్ట్"

ఈ మాసంలో ఇలాంటి సందడి, హడావిడి అందరిళ్లలోనూ ఉండేవే. ఇటువంటి సన్నివేశాలు మరెక్కడైనా ఎదురుకావచ్చు. ఇలాంటప్పుడు మనమెలా నడుచుకోవాలంటే....

పండుగలంటే ఇల్లు దులుపుకోవడం, కడుక్కోవడం, పిండివంటలు రకరకాలుగా వండుకోవడం కొత్తబట్టలు కట్టుకోవడం, పూజలు వ్రతాలు నోములు చేసుకోవడమే కాదు. మనతోటి వారితో మనకున్న స్నేహబంధం పెరిగేలా మసలుకోవాలి. కావలసిన వారితో కలిసి ఆనందోత్సాహాలను పంచుకోవాలి. ఇలాంటి ప్రత్యేకమైన రోజుల్లో కొన్ని ఆచారవ్యవహారాలను, సంప్రదాయాలను పాటిస్తూ ఉంటాం. ఇవి మన మధ్య సత్సంబంధాలను ఆత్మీయతానురాగాలను పెంచేవిగా ఉండాలే గానీ హెచ్చుతగ్గులను, తారతమ్యాలను చూపే విధంగా ఉండకూడదు.

ఉదాహరణకు ఈ శ్రావణంలో చేసుకునే వరలక్ష్మీ వ్రతాన్నే తీసుకుందాం. ఏ తెల్లవారు ఝామునో లేచి, తలారా స్నానం చేసి, పూజకన్నీ సిద్ధం చేసుకుని, అమ్మవారిని అలంకరించి, రకరకాల పిండివంటలు నైవేద్యంపెట్టి మంగళహారతి పాడతాం. సాయంకాలం ఇరుగుపొరుగు వారిని పేరంటానికి పిలుస్తాం. ఇలాంటి సందర్భాల్లో హోదాలు మర్చిపోయి అందరితో కలిసిపోవాలి. పసుపూ కుంకుమ అనేది ఆడవాళ్లందరికీ పుట్టుకతో వచ్చింది. వారి హోదాను బట్టి పెట్టేపని లేదు. ఇలా చేస్తే "ముఖం చూసి బొట్టు" పెట్టినట్టుగా ఉంటుంది. మనింట్లో అందరికీ సరిపడా సోఫాలు, కుర్చీలు లేకపోతే చక్కగా చాపలు వేసి కూర్చోబెట్టాలి. అందరినీ సమానంగా ఆదరించినప్పుడే అది నిజమైన పూజనిపించుకుంటుంది. పండుగలప్పుడు ఓ నగ కొనుక్కున్నా, ఓ చీర కొనుక్కున్నా నలుగురికీ డంభాచారంగా చూపించడం ఎబ్బెట్టుగా ఉంటుంది. ఎవరేం పెట్టుకున్నారని కాక మనమెలా ఉంటే అందరినీ సంతోషపెట్టగలమో అలా నడుచుకోవడం ఉత్తమం.

నేర్చుకుందాం...రా!

డబుల్ క్రోషియా కుట్టు ఇలా...

సండే డెస్క్

డబుల్ క్రోషియా అంటే నిలువుగా స్తంభాలవలె అల్లటమన్నమాట. మొదటి వరుస పదిహేను గొలుసులు వేసుకోవాలి. సూది పైన దారం వేసుకోవాలి.

సూదిపైన దారం జారకుండా 5వ గొలుసులో నుండి, సూదిపైన దారంలోనికి లాగాలి. అపుడు పదిహేనవ గొలుసు ఇపుడు లాగిన దారంతో రెండు గొలుసులు సూది పైన ఉంటాయి.

సూదిపైన మిగిలిన రెండు గొలుసులలో నుండి ఒకేసారి దారాన్ని మరల లాగాలి.

అప్పుడు అది ఒక స్తంభంగా తయారవుతుంది. మరల కింది వరుస తొమ్మిదో గొలుసులో అదే విధంగా అల్లుకుంటే స్తంభాల్లాగా అల్లిక వస్తుంది.

క్రోషియా డిజైనులు అన్నింటికీ ఈ అల్లికే మూలం. స్తంభాలు



పెంచుకుంటూ, తగ్గించుకుంటూ అల్లితే వివిధ రకాల డిజైనులు తయారవుతాయి.

ఒక్కొక్క స్తంభానికి మధ్య ఒక గొలుసు వేసుకుంటే అదో వలలాగా అందంగా కనబడుతుంది. డిజైను ఎంత పొడుగు కావాలో అన్ని స్తంభాలు వేసుకోవాలి.





తరువాత 'స్లిప్ స్టిచ్' గురించి నేర్చుకుందామా మరి...

మొదట పది గొలుసులు వరుసగా వేసుకోవాలి. తొమ్మిదవ గొలుసులోనుండి సూదిని తీసుకోవాలి.

హుక్‌తో దారాన్ని పట్టుకుని తొమ్మిది, పదవ గొలుసులో నుండి ఒకేసారి గొలుసును లాగాలి.





మరల 8వ గొలుసులో నుండి దారాన్ని అదే విధంగా నొక్కాలి.

అప్పుడు కుట్టు దగ్గరగా పడుతుంది. రెండు డిజైన్లను అతికించ డానికి ఈ కుట్టును ఉపయోగిస్తారు.

ఇవి క్రోషియా నేర్చుకోవటానికి ప్రాథమిక పద్ధతులు. వీటిని ఉపయోగిస్తూ ఏ డిజైను అయినా చూసి, లెక్క పెట్టుకుంటూ అల్లుకోవచ్చు.



అయితే మరి వీటిని ఉపయోగిస్తూ పువ్వులు ఎలా వెయ్యాలో కూడా చూద్దాం.

పువ్వు అల్లుకునే విధానం:



1. ముందుగా ఆరు గొలుసులు వేసుకోవాలి.
2. ఆరవ గొలుసు, మొదటి గొలుసులో నుండి సూదిని స్లిప్ స్టిచ్‌లా ఒకేసారి లాగాలి.
3. అపుడు ఒక రింగులా ఏర్పడుతుంది.
4. ఆ రంగు చుట్టూ ఇరవైనాలుగు సింగిల్ క్రోషియా అల్లుకోవాలి. అపుడు మొదటి వరుస పూర్తవుతుంది.
5. రెండవ వరుసలో నాలుగు గొలుసులు వేసుకొని మూడు సింగిల్ క్రోషియా వదిలి స్లిప్ స్టిచ్ వేసి రింగులా అతకాలి. అలా ఎనిమిది రింగులు వేసుకోవాలి.





6. ఒక్కొక్క రింగులో ఆరు డబుల్ క్రోషియా స్తంభాలు ముద్దగా వేసుకోవాలి. ఏడవ స్తంభం బదులుగా స్లిప్ స్టిచ్ వేయాలి.

మళ్ళీ పక్క రింగులో ఆరు స్తంభాలు వేసుకుంటూ ఎనిమిది రింగులూ పూర్తి చేయాలి.

అప్పుడు ఎనిమిది రేకులతో పువ్వు తయారవుతుంది.

ఇలా పువ్వులు అల్లి చీరల పైనా, చిన్నపిల్లల దుస్తులపైనా అమర్చి కుడితే అందంగా ఉంటుంది.

❀

మోడరన్ ఆర్ట్



ఇద్దరు పిల్లలు చిత్రకళా ప్రదర్శన జరుగుతున్న చోటుకు వచ్చారు. ఆధునిక చిత్రకళకు సంబంధించిన పటాలున్న గదిలోకి వెళ్ళారు. వాటిని చూసి వాళ్ళలో ఒకడు "ఒరేయ్ తక్షణమే మనమిక్కడి నుండి వెళ్ళి పోవాలి. లేకుంటే ఈ పటాలన్నీ మనమే పాడు చేశామంటారు" అన్నాడు.

- పెండెం జగదీశ్వర్

సీరియల్

మూలం : అనుపమా నిరంజన

అనుసరణ : వి. నాగరత్న

(8 వ భాగం)

గతవారం కథలో... గాలవుడు గురుదక్షిణకై మారకపు వస్తువుగా రాకుమారి మాధవిని వెంటబెట్టుకొని అడవుల వెంట వెళుతూ దారిలోని ఆశ్రమమాలలో రాత్రిళ్లు గడుపుతారు. ఒకరాత్రి రామానందుని ఆశ్రమంలో ఆశ్రయం పొందుతారు. ఆయన ఇచ్చిన సమాచారం ప్రకారం అయోధ్య రాజు హర్యశ్వుడి వద్దకు వెళ్లి మాధవినిచ్చి మారుగా తనకు కావాల్సిన గుర్రాలను పొందాలనుకున్నాడు.

మాధవి

నాలుగురోజులనుకున్న ప్రయాణం సుకుమారమైన మాధవి ముళ్ళూకంపలూ దాటలేక అవస్తపడటంతో మరి మూడురోజులు పట్టింది. ఎలాగైతేనేం ఆవేళ్టికి అయోధ్య చేరుకుని హర్యశ్వుడి రాజమందిరంలో అడుగుపెట్టారు.

భటుడు రాజుకు దగ్గరగా వెళ్ళి గాలవుడు వచ్చినట్లు చెప్పి నిష్క్రమించాడు.

మంత్రితో కలసి చదరంగం ఆడుతూ కూర్చున్న హర్యశ్వుడు నగిషీలు చెక్కి ఎంతో కళాత్మకంగా వున్న వెండిగ్లాసులో మరికాస్త మద్యం పోయమని దాసికి సైగచేసి ఇటువైపు తిరిగాడు.

అంతకుముందే దూతలొచ్చి వివరాలు చెప్పివుండటం వల్ల "మీరేనా గాలవముని?! మరి ఈ సౌందర్యరాశి ఎవరు?" అన్నాడు మాధవిని కన్నార్పకుండా చూస్తూ.

మాధవి కన్నెత్తి అతనివంక చూసింది. సుమారు ఏభయ్యేళ్ళ వయసుంటుంది. కిరీటం పక్కనుండి జుట్టు నెరిసి కనిపిస్తోంది. పట్టుపంచె, శరీరంనిండా రకరకాల ఆభరణాలతో మెరిసిపోతున్నా అవేవీ వృద్ధాప్యాన్ని దాచలేకపోయాయి. తన చికిలికళ్ళనే వీలైనంత వెడల్పుచేసుకుని తదేకంగా చూస్తోంటే మాధవికి ఇబ్బందిగా అనిపించి తల దించుకుంది.

గాలవుడు రెండు నిమిషాల్లో విషయమంతా ఏకరవు పెట్టాడు.

'తన తండ్రి వయసున్న ఇతడికి తనని అర్పిస్తున్నాడన్నమాట' అనుకోగానే మాధవికి కళ్ళలో నీళ్ళూరాయి.

అంతా చెప్పి చివరికి "ఏమంటారు మహారాజా, ఈ రాజపుత్రిని తీసుకుని నల్లటి చెవి వున్న తెల్లటి గుర్రాలు ఎనిమిదివందలు ఇవ్వగలరా?" అన్నాడు గాలవుడు.

"తప్పకుండా. ఇంతటి దివ్యసుందరిని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోలేను. ఒక్క గుర్రాలేమిటి, ఈమెకోసం ఈ రాజ్యాన్నే ఇచ్చేస్తాను" అన్నాడు హర్యశ్వుడు మద్యమంతా గటగటా తాగేసి.

రాజుపై మధువు ప్రభావం చూపడాన విచక్షణారహితంగా మాట్లాడుతున్నాడని గ్రహించిన మంత్రి మాట తప్పించాలని యత్నిస్తున్నాడు. కానీ రాజు తనను తాను మరచిపోయి మాధవినే చూస్తున్నాడు.

గాలవుడి ఆనందానికి అవధుల్లేకపోయాయి. తన కోరిక నెరవేరుతోందని మురిసిపోయాడు.

"మహామంత్రీ, తక్షణమే సైన్యాధిపతిని కలిసి విచారించండి. అశ్వశాలలో అటువంటి గుర్రాలెన్ని వున్నాయో కనుక్కోండి" అన్నాడు మంత్రితో.

"నల్లరంగు చెవి ఉన్న తెల్లటి గుర్రాలు ఎనిమిది వందలు నాకు గురుదక్షిణగా కావాలి" అన్న గురువు గారి కోరికను ఆ శిష్యుడెలా తీర్చాడో ఈ సీరియల్‌లో చదువుతున్నారు.

"ఇప్పుడే కనుక్కుంటాను మహారాజా, అన్ని వుండకపోవచ్చు" అంటూ మంత్రి లేచివెళ్ళాడు.

హర్యశ్వుడు అడుగులు తడబడుతుండగా సింహాసనంపైనుండి లేచి మెట్లు దిగి మాధవి దగ్గరగా వచ్చి, "ప్రపంచసుందరీ, నీ పేరేమిటి?" అనడిగాడు.

ఆ పొగడ్త ఆమెకి కించిత్తు కూడా సంతోషం కలిగించలేదు. మద్యం వాసన గుప్పున ముక్కుపుటాలకు సోకడంతో తెమిలినట్లయి తనను తాను నిబ్బరించుకుని నిలబడింది.

మాధవి సమాధానం చెప్పకపోవడంతో రాజెక్కడ ఆగ్రహించి తన నిర్ణయాన్ని మార్చుకుంటాడోనని భయపడి "ఎంత రాజపుత్రి అయినా స్త్రీ కదా రాజా... భయపడుతున్నట్లుంది. ఆమె పేరు మాధవి" అన్నాడు గాలవుడు.

'హ్హహ్హహ్హ' అని బిగ్గరగా నవ్వి "నాతో పాతికేళ్ళు కలిసున్న మహారాణులే భయపడుతుంటారు. ఇక ఈ బేల భయపడడంలో వింతేముంది? నువ్వు ధైర్యంగా వుండు సుందరీ, నీ పేరెంతో మనోహరంగా వుంది. ఈ నారవస్త్రాల్లోనే ఇంత కనువిందు చేస్తున్నావు. ఇక పట్టుదుస్తుల్లో ఇంకెంత ముగ్ధమోహనంగా వుంటావో" అన్నాడు.

మాధవి ఆ ఘాటైన వాసననుండి తప్పించుకునేందుకు శ్వాస బిగపట్టి నిలబడింది.

ఒక పక్కగా నిలబడిన భటులను పిలిచి "ఈ మునికి అతిథిగృహంలో వసతి ఏర్పాటు చేయండి. విందు భోజనం ఏర్పాటు చేయండి. అలాగే పరిచారికలను పిలిపించి ఈ రాజకుమారిని అంతఃపురానికి తీసికెళ్ళి స్నానానికి ఏర్పాట్లు చేయమని, అటు తర్వాత పట్టువస్త్రాలతో అలంకరించమని చెప్పండి" అన్నాడు.

"అలాగే మహారాజా" అన్నారు భటులు.

"వెళ్లండి గాలవా, రేపు ఉదయమే కలుసుకుందాం. మాధవీ, అడవిలో ఏం తిన్నావో ఏమిటో, నీకు ఏది ఇష్టమైతే అది వడ్డిస్తారు. తిని హాయిగా పడుకో" అన్నాడు హర్యశ్వుడు.

మాధవి తండ్రిని, గాలవుడిని తిట్టుకుంటూ మౌనంగా పరిచారికలను అనుసరించింది.

"మాధవిని ఒక సంవత్సరంపాటు నాతో వుండనివ్వండి, ఆమెతో సుఖసౌఖ్యాలనుభవించి పుత్రసంతానాన్ని పొందుతాను. అందుకు ప్రతిగా రెండొందల గుర్రాలు ఇస్తాను" "ఆ తర్వాత?" ఆమెను మరో రాజుకు అర్పించి తక్కిన గుర్రాలు పొందండి"

★ ★ ★

ఉదయం పదిగంటలవేళ రాజు గాలవుడికి కబురంపాడు.

గాలవుడు నమస్కరించి కూర్చున్నాక "గాలవా, మీరు కోరినటువంటి అశ్వాలు రెండువందలు మాత్రమే వున్నాయని తెలిసింది" అన్నాడు హర్యశ్వుడు.

ఉత్సాహంగా వచ్చిన గాలవుడికి ఎక్కడలేని విచారం కలిగింది. 'అయితే తాను మరో రాజును వెతుక్కుంటూ వెళ్ళాలన్న మాట. రాత్రి ఈయన మాటలతీరు చూసి ఇంకేముంది తన కోరిక తీరిపోయిందని మురిసిపోయాడు. కానీ అవి కేవలం సురాపానపు మిథ్యమాటలన్నమాట' అనుకుని మౌనంగా నిట్టూర్చాడు.

రాజుక్కూడా చాలా బాధగా వుంది. అన్ని గుర్రాలు తనవద్ద వుంటే ఆ కన్య తన సొంతమయ్యేది కదా అని బాధగా తల పంకించాడు.

సేవకులు తెచ్చిన పండ్లరసాన్ని ఇద్దరూ అయిష్టంగానే సేవించారు.

కొన్ని నిమిషాలు భారంగా గడిచింది.

రాజు లేచి అటూఇటూ పచార్లు చేశాడు.

ఉన్నట్టుండి హుషారుగా చేతులు తాటిస్తూ, తల పంకిస్తూ, చిరునవ్వులు చిందిస్తూ వచ్చి తన ఆసనంపై కూర్చుని "నాకో మహత్తరమైన ఆలోచన వచ్చింది గాలవా" అన్నాడు.

"చెప్పండి రాజా" రవంత ఆశగా చూశాడు గాలవుడు.

"మాధవిని ఒక సంవత్సరంపాటు నాతో వుండనివ్వండి, ఆమెతో సుఖసౌఖ్యాలనుభవించి పుత్రసంతానాన్ని పొందుతాను. అందుకు ప్రతిగా రెండొందల గుర్రాలు ఇస్తాను" అన్నాడు హర్యశ్వుడు.

గాలవుడు చిత్రంగా చూసి "సంవత్సరమేమిటి?" అన్నాడు.

"మరి నాకు బిడ్డను కనివ్వాలంటే కనీసం సంవత్సర వ్యవధి కావాలిగా"

"ఆ తర్వాత?"

"ఏముంది, ఆమెను మరో రాజుకు అర్పించి తక్కిన గుర్రాలు పొందండి"

ఒక నిమిషం గాలవుడికి ఊపిరాడనట్లయింది. అయోమయంగా అనిపించింది. 'మాధవిని దానమిస్తూ ఒక రాజుకు అర్పించి కన్యాశుల్కంగా తన గురుదక్షిణ అడగమన్నాడు యయాతి. కానీ ఈ రాజు కొన్నే ఇచ్చి సంవత్సరంపాటు 'వుంచుకుంటాన'ంటున్నాడు. అంటే ఆపైన ఈమెని మరొకరికి సమర్పించాలన్నమాట. అది సబబేనా? అలా చేయొచ్చా? తప్పు కాదూ?!' అనుకుని ఆ మాటే పైకి అన్నాడు.

"ఇందులో దోషమూ, మహా పాపమూ అంటూ ఏమీలేదు గాలవా? మీరే ఆలోచించండి, అటువంటి చిత్రమైన గుర్రాలు దొరకడమే దుర్లభం. ఏం చేయను, నావద్ద రెండొందలు మాత్రమే వున్నాయి. తక్కిన ఆరొందలు ఇవ్వగల్గిన వేరొక రాజుకు అర్పించడంకోసం మాధవిని తిరిగిస్తానంటున్నాను"

గాలవుడు ఆలోచించాడు. 'ఈ వింత గురుదక్షిణ నెరవేర్చాలంటే ఇలా చేయక తప్పదేమో. అయినా ఇందులో తన తప్పేం వుంది?! మాధవి లలాటలిఖితం అలా అఘోరించి వుంటుంది. లేకుంటే ఆమె సొంతతండ్రి యయాతి దానమిచ్చి వుండేవాడే కాదు. కనుక తలరాతను ఎవరు తప్పించగలరు?' అనుకుని "అలాగే మహారాజా, మాధవిని మీతో వుంచుకోండి. ఇవాళ కార్తీక పౌర్ణమి. సరిగ్గా సంవత్సరం తర్వాత వచ్చి మాధవిని తీసికెళ్తాను" అన్నాడు.

హర్యశ్వుడు దర్పంగా తల పంకించాడు. సంతోషాతిశయంతో చిరునవ్వులు చిలవరిస్తూ "అశ్వాలను సిద్ధం చేయమని చెప్పనా?" అన్నాడు.

"మీ వద్దే వుంచండి, తక్కినవి కూడా లభ్యమయ్యాక ఒకేసారి తీసికెళ్తాను" అని లేచాడు గాలవుడు.

ఇంకా వుంది.

తండ్రి వయస్సువాడైన హర్యశ్వుడితో మాధవి ఎలా కాపురం చేయగల్గింది.
తన పుట్టింటి చారునేత్ర, అవ్వల్లాగా ఓదార్చేవారే లేరా?
మాధవి కొత్తగా హర్యశ్వుడి అంతఃపురానికి చేరడం వల్ల మహారాణిగారి స్పందన ఏమిటి? మాధవి పరిస్థితి ఏమైందో ...
వచ్చే వారం సంచికలో...

క్యాంపస్ ఛాట్

కె శివలీల

అదిరింది డ్రస్సు



"కాలేజీలో దాని స్నేహితులంతా దిక్కుమాలిన ఫ్యాషన్లు వేసుకొస్తున్నారట! వాళ్ల స్టైల్‌కు తగ్గట్లుగా ఇదీ తయారవ్వాలట. లేకపోతే దీని ఇమేజ్ పడిపోతుందిట! వేలెడంత లేదు దీనికో ఇమేజ్! 'ఇమేజంటే ఇలాంటి అడ్డమైన డ్రెస్‌లు వేసుకోవడం వల్ల వచ్చేది కాదే!' అని ఎంత చెప్పినా అర్థం చేసుకోదు. ఫ్యాషన్ గురించి నీకేం తెలుసన్నట్లుగా చూస్తుంది. మా రోజుల్లో మేమిలా ఉండేవాళ్లమా?" అని నోరు నొక్కుకుంది కామేశ్వరి.

"ఛీ....పాడు డ్రెస్. వచ్చేది ఫలానా కాలేజీ అమ్మాయని పర్లాంగు దూరం నుంచే అందరికీ తెలిసిపోతుంది. క్లాస్ త్వరగా అయిపోయినా....ఎక్కడికీ వెళ్లలేం. ఒక వేళ ధైర్యం చేసి వెళ్లినా...తెలిసిన వాళ్లెవరైనా గుర్తుపట్టి ఇంట్లో చెబితే... ఆ తరువాత నాన్నగారి క్లాసు భరించడం నా వల్ల కాదు బాబోయ్" అంటోంది రిమ్య.

కామేశ్వరి ఆందోళనకూ, రిమ్య బాధకూ కారణమొక్కటే. డ్రెస్ కోడ్! "మా అమ్మాయి చదివే కాలేజీలో నిర్థిష్టమైన డ్రెస్ కోడ్ ఉంటే బాగుండేది" అని కామేశ్వరి భాదపడుతుంటే..."కాలేజీ అంటే కలర్ ఫుల్‌గా ఉండాలి గానీ రోజూ యూనిఫామేంటి?" అని రిమ్య డ్రెస్ కోడ్‌పై అయిష్టతను వ్యక్తం చేస్తోంది.

"ఏమైతేనేం మా పిల్లలు రకరకాల ఫ్యాషన్ డ్రెస్సుల కోసం మమ్మల్ని వేధించడం తగ్గింది" అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందపడితే...."ఫ్యాషన్ల సంగతి దేవుడెరుగు. కాలేజీ బంక్ చేసే ఫ్రీడం లేకుండా పోయింది" అని కొందరు గడుగ్గాయి పిల్లలు వాపోతున్నారు.

"నేనో ఇంజనీరింగ్ స్టూడెంట్‌ని. మేం రోడ్డు మీద నడుస్తుంటే మమ్మల్నందరు 'ఎర్రసైన్యం' అని పిలిచేవారు. కారణమేంటంటే మా యూనిఫాం రెడ్ అండ్ వైట్ కాంబినేషన్. మేం ఆ డ్రెస్ వేసుకుని పొరబాటున ఎక్కడికైనా వెళ్తే..."మీరు ఫలానా కాలేజీ స్టూడెంట్స్ కదూ. ఇక్కడేం చేస్తున్నారు?" అని ఆరా తీసేవారే ఎక్కువ. ఎక్కడికెళ్లాలన్నా మాకు చాలా ఇబ్బందిగా అనిపించేది. అలాని యూనిఫాం లేకుండా కాలేజీకెళితే ఫైన్ కంపల్సరీ" అని దీప్తి అన్నారు.

"అందరిలోనూ మనమే ఆకర్షణీయంగా కనిపించాలంటే మనం వేసుకున్న డ్రెస్ దగ్గరనుంచి అన్నీ వెరైటీగా ఉండాలి. ఏవో ఫంక్షన్స్, పార్టీలకైతే ఓకే గానీ రోజుకో ఫ్యాషన్ డ్రెస్ అంటే...ఇంట్లో ఒప్పుకోరు. ఈ విషయంపై చాలాసార్లు నేనూ మా పేరెంట్స్ వాదనకు దిగాల్సొచ్చింది. మా నాన్నగారు ఈ సమస్యకిదే పరిష్కారం అన్నట్లుగా నన్నో క్రిష్టియన్ కాలేజీలో జేర్పించారు. ఇక చేసేదేంలేదు. ప్రతిరోజూ కాన్వెంట్‌కెళ్లే అమ్మాయిలా యూనిఫాం వేసుకోవాలి. లేకపోతే...మీకు తెలుసుగా ఆ కాలేజీలెంత స్ట్రిక్టో!" అంటోంది సుమన.

"యూనిఫాం రూల్ బాగానే ఉంది. ఇదే లేకపోతే...మా ఫ్రెండ్స్ వేసుకుని వచ్చే డ్రెస్ లాంటివి నాకూ కావాలని రోజూ మా మమ్మీని విసిగించేదాన్ని. ఇప్పుడా భాద లేదు. కాకపోతే ఇంకో పెద్దప్రాబ్లం వచ్చి పడింది. అదేంటంటే...కాలేజీ బంక్ చేసి సినిమాకెళ్లే అవకాశమే లేదు. క్యాజువల్ వేర్స్ అయితే ఎవరూ పట్టించుకోరు. యూనిఫాంలో ఉంటే...తెలియని వారు కూడా పరిశీలనగా మనల్ని చూస్తారు. ఒక వేళ తెలిసిన వారెవరైనా సినిమాహాల్లో ఉంటే, ఇక అంతే...ఆరోజు ఇంట్లో క్లాసుతీసుకోవడం ఖాయం" అని శాంతి అన్నారు.

ఫ్రెండ్స్! ఇదంతా చదువుతుంటే మీకేమనిపిస్తోంది. నేటి విద్యార్థుల్లో చాలా మందికి కాలేజీ బంక్ కొట్టేయడం ఫ్యాషననే కదూ. ఇప్పుడు మీకు అర్థమైందనుకుంటాను. కాలేజీలు యూనిఫాం సిస్టంనెందుకు ప్రవేశపెట్టాయో. వీరి అలవాటు మాన్పించడానికే నేమో కొన్ని కాలేజీల్లో యూనాఫాం సిస్టంను అమలుచేస్తున్నారు. వీరు తల్లిదండ్రుల కళ్లుగప్పినా డ్రెస్‌కోడ్ మాత్రం

గ్లోబలైజేషన్ దరిమిలా రకరకాల ఫ్యాషన్లొస్తున్నాయి. అందరినీ రంగుల ప్రపంచంలో విహరించేట్లు చేస్తున్నాయి. వీటి మాయాజాలంలో పడి విద్యార్థులు తమ లక్ష్యాన్నే మర్చిపోతున్నారనడం అతిశయోక్తి కాదు. ఈ వస్త్రవ్యామోహం నుంచి వీరిని బయటికి తీసుకురావడానికి కాలేజీ యాజమాన్యాలకు ఒక్కటే మార్గం కనిపించింది. అదే డ్రెస్‌కోడ్!. 'మొదట ఇబ్బందిగా అనిపించింది. అయినా ఇదే బెటర్. కాలేజీకే డ్రెస్ వేసుకెళ్లాలా అని గంటలతరబడి ఆలోచించే శ్రమ తప్పిపోయిందని' చాలామంది విద్యార్థులు అనుకూల సమాధాన్నే ఇచ్చారు. మరి ఫ్రెండ్స్ మీరేమంటారు?

ఇంకో ఐస్‌క్రీం

పిసినారి పుల్లయ్య భార్యను ఎగ్జిబిషన్‌కు తీసుకెళ్ళాడు. "ఏమేవ్... ఇంకో ఐస్‌క్రీం తింటావా?" అన్నాడు.

అందుకతని భార్య " అదేమిటండి నేనింకా ఒక్క ఐస్‌క్రీం కూడా తినలేదే " అంది ఆశ్చర్యంగా

దానికి పుల్లయ్య " నీకంతా మతిమరుపే. పోయిన సంవత్సరం ఇదే ఎగ్జిబిషన్‌లో నీకో ఐస్ క్రీం ఇప్పించా గుర్తుకు తెచ్చుకో" అన్నాడు.

పెండెం జగదీశ్వర్

వి.బి. రాజేంద్రప్రసాద్ సినిమా పరిశ్రమకే కాక అందరికీ అజాతశత్రువు, ఆత్మీయుడు. దసరాబుల్లోడుతో ప్రారంభమయిన ఆయన తరహా చిత్రనిర్మాణం ఒక వేవ్‌లాగా కొన్నాళ్ళు సాగింది. చిత్ర నిర్మాణంలో అప్పటికీ ఇప్పటికీ వచ్చిన అనేక వ్యత్యాసాలకు ఆయన ప్రత్యక్షసాక్షి. అయన మాటల్లోనే ఆ అనుభవాలను విందాం. అత్యంత ప్రతిష్టాత్మక రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డు గ్రహీత విబి రాజేంద్రప్రసాద్ గత వారం కొన్ని విశేషాలు చేప్పారు. ఈ వారం కూడా ఏం చెబుతున్నారో చూద్దాం.

చందు

నాటి చిత్రపరిశ్రమ నేడు చిత్ర 'శ్రమ'



ఆనాటి నిర్మాతకు సినిమా అనేది చిత్రపరిశ్రమ. నేడది చిత్ర'శ్రమ'. ఆ రోజుల్లో నిర్మాత చిత్ర పరిశ్రమకు తండ్రి లాంటివాడు. నేడు ఆయనకు అందరూ తండ్రులే. ఇది చాలా బాధాకరమైన విషయం.

నాడు ఇండస్ట్రీలోని వారందరూ నిర్మాతను దేవుడిలా పూజించేవారు. నేడు ఆయన అందరినీ దేవుడిలా పూజించాల్సి వచ్చింది. మా కాలంలో ఒక సినిమా తీస్తున్నామంటే అది ప్రతి ఒక్కరూ ప్రధాన నటులనుంచి లైట్‌బోయ్ వరకూ అందరూ తమ సొంత చిత్రంలా భావించి కష్టపడేవారు. నిర్మాత నిలబడాలని కోరుకునేవారు. ప్రస్తుతం మంచీ లేదు.... మర్యాదా లేదు.... నిర్మాత పరిస్థితి అగమ్యగోచరం. డబ్బు ఖర్చుపెట్టే వాడి బాగోగులు ఎవ్వరికీ అక్కర్లేదు. ఆ నిర్మాతతో పాటు ఆయన మీద ఆధారపడ్డ కుటుంబీకులు బజారునపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది అందరికీ తెలిసిందే. దాయడానికి ఏముంది?

చేతులు మారింది...

నాడు నిర్మాత చేతుల్లో మాత్రమే ఉండే నిర్మాణవ్యయం నటీనటులు, సాంకేతిక నిపుణుల చేతుల్లోకి వెళ్ళిపోయింది. ఎంత భారీగా ఖర్చు పెడితే అంత పెద్ద సినిమాగా అభూతకల్పన సృష్టిస్తున్నారు. నిర్మాతకు విలువలేని ఈ రోజుల్లో సినిమా తీసేకన్నా తెరమరుగు కావడం మంచిది. తన్ను తాను రక్షించుకోవడమే కాదు తనకు సంబంధించిన వారిని రక్షించగల్గినవాడ్ని అవుతానని సినిమాలకు దూరమయ్యాను. నాడు వందకి ఎనభై చిత్రాలు లాభాలు ఆర్జిస్తే నేడు నూటికి ఐదుగురు నిర్మాతలే బతికి బట్టకట్టగల్గుతున్నారు. ఈ పరిస్థితికి కారకులు ఎవరో గుండె మీద చేయి వేసుకుని ప్రతి ఒక్కరూ ఆలోచించి మళ్లీ సినిమా ఇండస్ట్రీని పాత రోజులకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉంది.

72వ జన్మదిన కానుక

జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నాను. నా జీవితమిప్పుడు చరమాంకంలో సాగుతోంది. ఓ రోజు సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ కె. వి. రమణాచారి గారు ఫోన్ చేసి 'నేను ఒక అరగంటలో మీ ఇంటికి వస్తున్నాను. ఎక్కడికీ వెళ్లకండి' అన్నారు. వారు అలాగే అరగంటలో వచ్చారు. బొకే ఇచ్చి 'కంగ్రాట్యులేషన్స్... రాష్ట్ర ప్రభుత్వం మీకు రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డును ప్రకటించింది' అని చెప్పారు. నవంబర్ 2న ఇది జరిగింది. నా పుట్టిన రోజుకి(నవంబర్ 4) సరిగ్గా రెండు రోజుల ముందు. అంటే నా 72వ జన్మదిన కానుకగా రాష్ట్ర ప్రభుత్వం రఘుపతి అవార్డు ప్రకటించడం ఊహించని గొప్ప బహుమతి. ఆ సమయంలో నేను అనుభవించిన ఆనందం, ఉద్వేగం మాటల్లో చెప్పలేను.

వచ్చే వారం "మాలపిల్ల" సినిమా

విశ్వాసం

"ఈ కుక్క చాలా విశ్వాసం గలదని ఎలా చెప్పగలవు ?" అని అడిగాడు వెంగళ్‌రావు కుక్కలు అమ్మే షాపతన్ని "దీన్ని ఇప్పటికి ఇరవై మందికి అమ్మాను. అమ్మిన ప్రతిసారి మళ్ళీ నా దగ్గరికే తిరిగొస్తుంది" నింపాదిగా చెప్పాడు షాపతను.

పెండెం జగదీశ్వర్

చిన్నారి చిత్రకారులు



వి.స్టాలిన్, 6వ తరగతి, మధు విద్యాలయం, వైరా, ఖమ్మం.

బి.శివ, 6వ తరగతి, ఎస్‌సిహాస్టల్, త్రిపురాంతకం, ప్రకాశం.

వీరి వీరి గుమ్మడిపండు వీరి పేరేమి?

హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చినవారెవరో తెలుసా! అవునర్రా! ఈయన ఆంగ్లేయుడు. అయినప్పటికీ తెలుగు భాషకోసం ఎంతో కృషిచేశారు. మరి వారెవరో రాసి పంపుతారుగా. మా చిరునామా: **వీరి వీరి గుమ్మడి పండు,** బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

14.8.05 కు <u>సరైన సమాధానం రాసినవారు</u>

బి.మోహన్‌కృష్ణ (10), కె.శివచందు (10), మదనపల్లి. సిహెచ్.అర్జున్‌రావు (9), పల్లెర్లమూడి. కె.సునీత (8), ఎం.శ్రావణ్‌కుమార్ (10), సిరిపురం. టి. ఎన్.వెన్నెల (3), నరసరావుపేట. కంభంపాటి నవ్యహిమబిందు, నిమ్మతోట, నరసరావుపేట. శనగల వెంకట మారుతి మణి గణేష్, గుండు లక్ష్మీశేషపావని, రేపల్లె. జె.వి.నాగేశ్వరరావు (10), పెళ్లకూరు. యస్.శృతి (8), నక్కలగుట్ట, హన్మకొండ. యన్.రుచికరెడ్డి, ఇబ్రహీంపట్నం. పి.సాయికిరణ్ (7), అన్నారం. దుస్సా అక్షయ్ కుమార్ (5), జనగామ. మేడపాటి శశికళ (4), బ్రాహ్మణచెరువు, పెనుమంట్ర. ఎ.సంతప్‌కుమార్ (8), నర్సాపురం. జె.పాండు (10), కొత్తకోట. బి.కృష్ణయ్య (10), బి. సంధ్యారాణి (10), ఎమ్.డి.రజిత (10), రామంతపురం. పి.సాయిమురళీకృష్ణ (10), తణుకు. కె.ఎన్.సోమేష్ (7), కుప్పం. సిహెచ.అపర్ణ (9), మధిర. డి.శ్రావణి (10), బి.సాయిదుర్గ (6), విజయవాడ. బి.దేవేంద్రకుమార్ (10), విజయవాడ. జి.సాయిస్పృజన్ (9), ఒంగోలు. టి.రాజేష్‌కుమార్ (10), ఎస్‌సి బాలుర వసతి గృహం. బి.రాగవిజయ (9), పాలకొల్లు. కాలువశ్రీతన్మయ (3), బ్రాడీపేట, గుంటూరు. ఎం.సబిత (8), కర్నూల్. ఎ.సాహిత్యలోహిత (4), ఎ.శరత్‌చంద్ర (2), పాలకొల్లు. ఎం.డి.రాజీమహ్మద్ (5), వరంగల్. బి.చక్రవర్తి (5), వైరా. వి.బ్రహ్మం (8), నేలకొండపల్లి. సిహెచ్.వరుణ్‌కుమార్ (6), కల్లూరు. సిహెచ్.మనుష (చిట్టి), లక్ష్మీపురం. బి.నవీన్‌కుమార్ (8), వేదగిరి స్టాలిన్ (6), బి.లలిత (8), వైరా. యుయు.బాబునరేంద్రప్రసాద్ (8), కె.యం.యాసిన్ (10), యు.యం.డినాసిర్ (10), యు.ఎం.అనిల్‌కుమార్ (10), కె.మాలిక్ బాష అహ్మద్ (10), వి.మంజునాథ్ (10), యు.యు.రాజశేఖర్ (10), టి.యం.డి.నాసిర్ (10), కె.మజార్ హుస్సేన్ (10), జి.సునందపవన్ (10), కె.విజయ్‌కుమార్ (10), టి.కె.సృజన (9), యన్.కవీంద్రరెడ్డి (10), యు.భీమలింగ (10), యం.అనుదీప్ (10), యం.రమేష్ (10), జి.విజయ్‌ప్రకాశ్ (10), ఎం.షబ్బీర్‌హుస్సేన్ (10), యు.ఈరన్న (10), బి.రవితేజయాదవ్ (10), లక్ష్మీపేట, ఎమ్మిగనూరు.

21.8.05 సమాధానం:
రవీంద్రనాథ్ ఠాగూర్

తేనెటీగకు దారి చెప్పొచ్చుకదా

బుజ్జాయిలూ! పక్కన గజిబిజి దారులు బోలెడు కనిపిస్తున్నాయికదూ. పాపం ఓ బుజ్జి తేనెటీగ షికారుకొచ్చి దారి తప్పిపోయింది. ఇప్పడు ఇంటికెళ్లాలనుకుంటోంది. కానీ వెళ్లలేకపోతోంది. ఎటుచూసినా ఒంకరటింకరగావున్న దారులే. ఓవైపు 'ఇంటికెలా వెళ్లాలబ్బా!' అని కంగారు, మరోవైపు అమ్మ కోప్పడుతుందేమోనన్న భయం. దాంతో దానికి ఏడుపు వచ్చేసింది. మరి చిన్నారులూ! కష్టంలో వున్నప్పడు మనకంటే చిన్నవారికి సాయం చెయ్యాలని పెద్దవాళ్లు చెప్తారుకదా. మరి వెంటనే పెన్సిల్ తీసుకుని దారి కనిపెట్టి దానికి చెప్పండే.



రంగులు అద్దితే...

గడులు నింపండి జవాబు

X	X	X
X	I	X
X	X	X

చిన్నారులూ...! పోయినవారం తొమ్మిది గడులు ఇచ్చి నింపమన్నాంకదా. మరి మా సమాధానంతో సరి చూసుకోండి.

			=30
			=19
			=30
॥ 30	॥ 19	॥ 30	≈ 19

మీరూ బొమ్మలు వేస్తారా!

నేస్తాలూ! ఇవాళ కొందరు మిత్రులు వేసిన బొమ్మలు చూశారుగా. ఎంత బావున్నాయో కదూ. మీరు కూడా చక్కటి బొమ్మలు పంపితే ప్రచురిస్తాం. మా చిరునామా: చిన్నారి చిత్రకారులు, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

ఆ పదకొండు తేడాలేవి?

హాయ్ నేస్తాలూ! కింద రెండు బొమ్మలున్నాయి చూసేశారుగా! ఆ... అవి చూడడానికి ఒకేలా కనిపిస్తున్నాయికదూ. కానీ ఆ రెండు బొమ్మల్లోను సరిగ్గా పదకొండు తేడాలున్నాయి. అవేంటనేది మీరు కనిపెట్టాలన్నమాట. మరి ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా వెంటనే పెన్నో, పెన్సిలో తీసుకుని సున్నా చుట్టెయ్యండే. అరే! కొందరు చిన్నారులు అప్పడే ఆ పనిలోనే వున్నట్టున్నారే!

నిండుగా...నాగార్జున సాగరం

కొండ్రగుంట వెంకటేశ్వర్లు

నాగార్జునసాగర్ గేట్లన్నీ రెండోసారి కూడా తెరిచేసేంత నిండుగా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఇలా అన్ని గేట్లలోంచి ఉరకలెత్తి మరీ దూకుతున్న దృశ్యం కనులవిందుగా ఉంది. జనం తండోపతండాలుగా తరలివెళ్లి నాగార్జునసాగర్ డ్యామ్‌ను, విజయవాడ ప్రకాశం బ్యారేజీను చూసివచ్చారు. పసుపు కుంకుమ పొట్లాలు నదిలోకి విసిరి నమస్కరిస్తున్నారు. ఏడాదిలో అన్ని రోజులూ నిండుగా మెండుగా నెమ్మదించి ప్రవహించమని వేడుకుంటున్నారు. ఆగ్రహించి ముంచేయవద్దని దండాలు పెడుతున్నారు. కృష్ణాజలాల్ని సద్వినియోగం చేసుకోవాలని భారీ ప్రాజెక్టుగా నాగార్జునసాగర్‌కు శంకుస్థాపన చేసి ఇప్పటికి యాభైఏళ్లు అవుతోంది. నేటి ఉరకల పరుగుల కృష్ణమ్మను చూస్తూ ఆనాటి నాగార్జునసాగర్ చరిత్రను కూడా గుర్తుతెచ్చుకుందాం.

నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఉన్న శ్రమైక జీవన సౌందర్యానికి మరేదీ సాటిరాదని చెప్పవచ్చు. భారతీయ ఇంజనీర్ల ప్రతిభకీ, సామాజిక స్ఫూర్తికీ సజీవ సాక్ష్యం. కుల, మత, ప్రాంతీయ భేధాలు మరిచి, రక్తాన్ని స్వేదంగా మార్చిన కార్మికుల శ్రమకు నిదర్శనం! గలగల పరవళ్లతో ప్రవహిస్తూ...పసిడి పంటల్ని పండించే కృష్ణమ్మ ఒడిలో వైభవంగా ఇది స్వర్ణోత్సవ సంబరాలను జరుపుకోబోతోంది.

"వచ్చిందోయ్ వచ్చింది...నందికొండ నాగార్జునసాగరమొచ్చింది...!"

అందరి నోళ్లలో నాగార్జునసాగర్‌గా నానుతున్నా... జనం పరిభాషలో ఇది నందికొండ ప్రాజెక్టు. ఇలా రూపుదిద్దుకున్న ఈ బహుళార్థ సాధక ప్రాజెక్టు... సాగునీరు, తాగునీరు, జలవిద్యుత్తు కోసమేకాక, మానవ స్వేదానికి ప్రతీకగా నిలిచింది. సామాజిక వికాసానికి స్ఫూర్తిగా పేరొందింది. మానవ సాంకేతిక నాగరికత పురోగతికి సాక్ష్యమయ్యింది. సహజ వనరుల సంపదకు చిహ్నంగా భాసిల్లుతోంది.

పూర్వచరిత్ర

చారిత్రక నేపథ్యంలో ఈ విజయపురి ప్రాంతాన్ని శాతవాహన ఇక్ష్వాక, పల్లవ చాళుక్య, కాకతీయ, విజయనగర రాజులు పరిపాలించారు. హిందూ, బౌద్ధ, జైన మతాలిక్కడే పరిఢవిల్లాయి. అందుకే ఇది మత సామరస్యానికి ప్రతీకయ్యింది. శతాబ్దాల సంస్కృతిని, ప్రజల జీవనశైలిని, సాంప్రదాయ శిల్పకళలను తనలో ఇముడ్చుకుంది. బుద్ధుని బోధనలూ, ఆచార్య నాగార్జునుడు నెలకొల్పిన విశ్వవిద్యాలయ పీఠం ఇక్కడే ఉంది. అది వెదజల్లిన విద్యావిజ్ఞాన తాత్విక కుసుమాలు దేశదేశాలలో పరిమళాన్ని వెదజల్లాయి.

కృష్ణమ్మ సిగలోని సింగారం... నాగార్జునసాగర్

కృష్ణాజిల్లా పులిగడ్డ దీవి వద్ద సాగరునిలో సంగమించే కృష్ణానది జన్మస్థలం మహారాష్ట్ర కనుమల్లోని మహాబలేశ్వరం. అక్కడ నుంచి పశ్చిమ పర్వత శ్రేణుల్ని దాటి, సహ్యాద్రి శ్రేణుల మీదుగా 1,336 లీటర్ల ఎత్తునుండి ప్రవహించి, కర్ణాటక రాష్ట్రాన్ని దాటి పరవళ్లు తొక్కుతూ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెడుతోంది. ఉరుకుల పరుగుల నడకలతో హోయలొలుకుతూ తడారిన లక్షలాది బీడుభూములకు తన జలధారలనందిస్తోంది. పసిడి సిరులను పండిస్తోంది. వాగులూ వంకలను, నదీనదాలను తనలో కలుపుకుని ప్రజలకు జీవధారనందిస్తోంది. ఈ జలాలను వినియోగించుకోవాలనే ఆలోచన వంద సంవత్సరాల క్రితమే మనవారికి స్ఫురించింది. ఆ మేరకు





"నాగార్జున సాగరానికి నేను జరిపే ఈ శంకుస్థాపన పవిత్ర కార్యంగా పరిగణిస్తున్నాను. ఇది భారత ప్రజాసౌభాగ్య మందిరానికి శంకుస్థాపన. ఈనాడు మనం ఆసేతు హిమాచల పర్యంతం నిర్మించుకున్న నవదేవాలయానికిది చిహ్నం"

శంకుస్థాపన సమయంలో
నాటి ప్రధాని నెహ్రూ ప్రసంగం

కృష్ణానదిపై పులిచింతల వద్ద ఆనకట్ట నిర్మించాలని 1903లో ప్రతిపాదనలు చేశారు. కొన్ని అవాంతరాల వల్ల కార్యరూపం దాల్చలేదు. ఆనాటి నైజాం నవాబు నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు సాగునీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో 1930లో బ్రిటీషు ప్రభుత్వాన్ని అనుమతికోరాడు. ఫలితం శూన్యం. కాలక్రమంలో, తెలంగాణా సాయుధపోరాటం... నెహ్రూప్రభుత్వ సైన్యాల రాకతో 1948లో నిజాం ప్రభుత్వం అంతరించిపోయింది. హైదరాబాద్ రాష్ట్రం అవతరించింది. ఆనాటినుంచి అనేక ప్రయత్నాల అనంతరం ఆంధ్రా తెలంగాణకు సమైక్య వారధిగా 1955 డిసెంబర్ 10వ తేదీన కృష్ణవేణి తన సహజ సంగీత తరంగాలతో ప్రథమ ప్రధాని నెహ్రూకు స్వాగతం పలికింది. ఆయన ఈ బృహత్తర నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు పైలాన్ వద్ద శంకుస్థాపన చేశారు. తరువాత 1956 ఫిబ్రవరిలో ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో విదేశీయుల సాయం అవసరంలేకుండా భారతీయ ఇంజనీర్లే రూపకల్పన చేశారు. ప్రాజెక్టు పనులు వేగిరమయ్యాయి. గేట్లు అమర్చేటప్పుడు కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయి. బహుముఖ ప్రజ్ఞాశాలి డా.కె ఎల్ రావ్ ప్రదర్శించిన చొరవ వల్ల గేట్ల నిర్మాణం పూర్తయింది. 1969 నాటికి డ్యాం నిర్మాణం పూర్తయింది. విదేశీయుల నుంచి ఎటువంటి సహాయమూ తీసుకోకుండా భారతీయుల ప్రతిభా పాటవాలను ప్రపంచానికి చాటి చెప్పారు. కృష్ణానది నీటిని మళ్లించేందుకు కొండలు తొలచి, 27 అడుగుల వ్యాసం 290 అడుగుల పొడవుగల సొరంగమార్గమేర్పాటు చేశారు. 590 అడుగుల పూర్తిస్థాయి నీటి మట్టం ఉండే విధంగా 110 మైళ్ల విస్తీర్ణంతో 408 శతకోటి ఘనపుటడుగుల నీటి నిల్వ సామర్థ్యం గల రిజర్వాయరును నిర్మించారు. ఇది మానవ నిర్మిత ప్రాజెక్టుగా ప్రపంచంలో మూడవ స్థానాన్ని ఆక్రమించింది. సాగర్ జలవిద్యుత్ కేంద్రంలో రివర్సిబుల్ జనరేటింగ్ టర్బయిన్లను అమర్చారు. ఇది భారతీయ ఇంజనీర్ల ప్రప్రథమ ప్రయోగం. వీటితో ఉత్పత్తికి వినియోగించిన నీటిని తిరిగి రిజర్వాయర్లలోకి రీ పంపింగ్ చేయొచ్చు. ఇందుకు 1.5 టిఎంసిల నీటిని నిల్వ ఉంచేందుకు టేల్ పాండ్ కట్టవలసి ఉంది. ప్రస్తుత నీటినిల్వలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సత్రశాల వద్ద పాండ్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో 960 మెగావాట్ల విద్యుత్తునుత్పత్తి చేసే జనరేటర్లనూ ఏర్పాటుచేశారు. 1975లో ప్రధాన జలవిద్యుత్ కేంద్రం నిర్మాణం ప్రారంభమైంది. 1985 నాటికి ఎనిమిది యూనిట్ల నిర్మాణం పూర్తయింది. భవిష్యత్తు నీటి నిల్వల అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సౌధాల పితామహుడు, ప్రముఖ ఇంజనీరు అయిన నార్ల తాతారావు ఇందుకు ఎంతో కృషి చేశారు.

నీట మునిగిపోయినా...ఊపిరాగిపోయినా...

ప్రాజెక్టుల నిర్మాణంలో అడుగడుగునా ప్రమాదాలు పొంచి ఉంటాయి. అయినా డ్యాంను పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శ్రామికులూ ఇంజనీర్లు చేయిచేయి కలిపి ముందుకు సాగారు. ప్రాజెక్టు నిర్మాణంలో కేవలం రాష్ట్రం నుంచే కాక దేశం నలువైపుల నుంచీ వేలాది మంది కార్మికులూ, కూలీలూ, సాంకేతిక పరివారమూ సాగరుకు కదలివచ్చారు. ఆ సమయంలో ఈ ప్రాంతం ఒక శ్రామిక నగరంగా మారింది. హిల్ కాలనీ, పైలాన్, రైట్ బ్యాంక్ మూడు కాలనీలు వేలాదిమంది జనప్రవాహంతో నిండిపోయాయి. దాదాపు లక్షమంది వరకు నివాసం ఉన్నట్లు అంచనా. స్త్రీ పురుష భేదం లేకుండా రాత్రింబగళ్లు 50 వేల మంది శ్రమించారు. కులమత ప్రాంతీయ భాషాభేదాలు లేకుండా సమైక్యతా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచారు. శ్రమజీవుల స్వేదం ఏరులుగా పారింది. ఈ ప్రశాంత సాగర నిర్మాణ విప్లవంలో ఎందరో అసువులుబాసారు. సాగర్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెందరో సాగర్ నిర్మాణంలో కలిసిపోయారు. దీన్ని నిర్మించేటప్పుడు సంభవించిన డైవర్షన్ టన్నెల్ ప్రమాదంలో అనేక మంది ఇంజనీర్లు, వర్క్‌ఛార్జ్‌డ్ సిబ్బంది నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. బోటు బ్రిడ్జి ట్రాన్స్‌పోర్టు క్వారీ రోడ్డు ప్రమాదాలలో వందలాది ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. వీరిలో తొలిగా మృతిచెందిన యం. గురవమ్మను మనమెప్పటికీ మరువలేం! రికార్డుల్లో 250మందికి పైగా





కుడి కాలువ - జవహర్ కెనాల్

1956 అక్టోబరు 10 , అప్పటి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి కుడికాలువ తవ్వకపు పనులకు శంఖుస్థాపనచేసి జవహర్ కెనాల్‌గా నామకరణం చేశారు. 50 వేల మంది కూలీలు,1250 మంది కార్యాలయ సిబ్బంది, నాలుగువేల మందికి పైగా వర్క్‌ఛార్జ్‌డ్ సిబ్బందితో పనులు ప్రారంభమై 1969 వరకూ సాగాయి. ఇది గుంటూరు, ఒంగోలు మీదుగా 178 చిన్న పెద్దా వాగులను దాటుకుంటూ సోమశిల వద్ద పెన్నానదిలో కలుస్తుంది.

21వేల క్యూసెక్కుల నీటితో 20లక్షల 62ఎకరాల భూమికి సేద్యపు నీరు అందించేట్లుగా రూపొందించారు. ప్రస్తుతం 12 లక్షల ఎకరాలకు మాత్రమే నీరందిస్తోంది.

1967 ఆగష్టు 4న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నీటిని విడుదలచేసి జాతికి అంకితమొనర్చారు. నాటినుంచి పలనాటిసీమలో కరువుకోరల్లో చిక్కి నెర్రలుబారిన భూములు కృష్ణమ్మ పరవళ్లతో సేద్యపుసిరులు కురిపిస్తున్నాయి.



లాల్‌బహదూర్ కెనాల్(ఎడమ కాలువ)

ఆనాటి గవర్నర్ భీమ్‌సేన సచార్ ప్రారంభోత్సవం చేశారు. ఇది హాలియా, వైరా, తమ్మిలేరు లాంటి 138 చిన్నపెద్దా వాగులు దాటుకుంటూ నల్లగొండ, ఖమ్మం, కృష్ణాజిల్లాల మీదనుంచి ప్రవహించి పశ్చిమ గోదావరి జిల్లా ఎడమ కాలువలో కలుస్తుంది. జై జవాన్, జై కిసాన్ నినాదంతో జాతిని ఉత్తేజితం చేసిన మాజీప్రధాని స్వర్గీయ లాల్‌బహద్దూర్ శాస్త్రి జ్ఞాపకార్థం ఈ పేరు నిర్ణయించారు.

హెడ్ రెగ్యులేటర్‌కు సమీపంలో పొట్టి చెలమ నుంచి చలకుర్తి వరకు భూగర్భ సొరంగం ద్వారా జలప్రవాహం సాగుతుంది. సొరంగం 32 అడుగుల వ్యాసం, 8,465 అడుగుల నిడివి కలిగి గుర్రపునాడ ఆకారంలో తొలిచారు. దీని పొడవు 218 మైళ్లు. 1967 ఆగష్టు 4న శ్రీమతి ఇందిరాగాంధీ నీటిని విడుదల చేశారు. డ్యాం గ్యాలరీ దక్షిణ పదం నుంచి కాలి నడకన వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 15వేల క్యూసెక్కుల నీటిని ఈ కాలువ ద్వారా విడుదల చేసే సామర్థ్యం కలిగి ఉంది. 9 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పిస్తోంది.

మృతిచెందినట్లు నమోదైనా...రికార్డులకెక్కని అజ్ఞాత కార్మికులెందరో...!? ఈ నిర్మాణంలో చాలామంది కార్మికులు వికలాంగులయ్యారు. డ్యాం నిర్మాణంకోసం 1967లో 43వ బ్లాక్‌లో నిర్మించిన పరంజాలు కూలి పెద్దసంఖ్యలో కార్మికులు మృతి చెందారు. వేలాది వర్క్‌ఛార్జ్‌డ్ కార్మికులు హక్కుల కోసం పోరాటం సాగించారు. నేటికీ ఆనాటి ప్రాజెక్టులో పనిచేసిన కార్మికులు తమకు వేతనంలో జరిగిన అన్యాయాలపై కోర్టుచుట్టూ గత 20 సంవత్సరాలుగా తిరుగుతూనే ఉన్నారు. బ్రిటీషు బానినత్వపు నీడలు నేటికీ రూపుమాయలేదు. కార్మికులను విభజించిపాలించే పద్ధతిని నేటికీ అనుసరిస్తూనే ఉన్నారు. ఆ దిశగానే కార్మికుల పక్షాన నిలిచే ట్రేడ్ యూనియన్లను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇటీవల క్రస్ట్ గేట్ సంఘటనలో విచారణ జరపకుండానే క్రిమినల్ కేసు పెట్టారు. ఈ కేసులో సస్పెండయిన కార్మికుడు పి రాజన్ మానసిక వేదనతో మృతిచెందాడు. అంతే కాదు ఇంత భారీగా నిర్మించిన ప్రాజెక్టుకు తగిన భద్రత కూడా కరువని వింటే ఎలా ఉంటుంది చెప్పండి?

ఈ నాగార్జుననసాగర్ ఒక చారిత్రక కట్టడం. ఒక ఆధునిక దేవాలయం. ఒక అపురూప దృశ్యకావ్యం. వంతులవారీగా జలసంపదనిచ్చి, దాహానికి దాహం, ఆకలికి అన్నం సమకూర్చిపెడుతోంది. అనావృష్టి, అతివృష్టిల రెండింటికి వార్తల్లో ముఖ్యాంశమవుతూనే ఉంది. నీళ్లు లేనప్పుడు బోసిపోతూనే ఉంది. భరించలేనిస్థాయిలో నీరు పోటెత్తితే ఉరకలెత్తుతూనే ఉంది. అన్ని గేట్లు ఎత్తేస్తే ఒక్కుదుటన దూకే జలహోరు ధారలు కనువిందుగానే కనబడతాయి. కానీ ఆ నీరంతా సముద్రానికి వృధాగా వదిలేయాల్సివస్తోందనే బాధకూడా దాగివుంటుంది. ఇలా జరక్కుండా ఆ నీటిని దాచుకుని...అపురూపంగా...ప్రతీ నీటిబొట్టు అన్నంమెతుకు చేసుకోగలిగితే... ఎంత బావుణ్ణు!

సాగర సోయగాలు



సకాలంలో వరదలు వస్తే గరిష్ట నీటిమట్టం 590 అడుగులకు చేరుతుంది. అప్పుడు సాగర్ హోయలు చూసి తీరవలసిందే. ఇరవై ఆరు రేడియల్ క్రస్ట్ గేట్స్ ద్వారా ఎగిరి దూకే జలపాతాల శబ్ద రవళులు పులకింపచేస్తాయి. సాగర్‌లో దర్శించదగ్గది పైలాన్ పిల్లర్. ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన పండిట్ నెహ్రూ జ్ఞాపకార్థం దీన్నేర్పాటు చేశారు. ఎత్తైన గ్రానైట్ స్థూపంపై బుద్ధుని వృత్తాలు చెక్కారు. ప్రాజెక్టుకు సమీపంలో 450 అడుగుల ఎత్తున దృశ్యకేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఇక్కడి నుంచే నిర్మాణపు పనులను చూసి పులకించిపోయేవారు. దక్షిణ విజయపురి లాంచిస్టేషను నుంచి 23 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తే నాగార్జున కొండ మ్యూజియాన్ని చేరుకోవచ్చు. లాంచిలో ప్రయాణం ఒక అద్భుత జ్ఞాపకం. ఇక్కడ బుద్ధుని జాతక కథలు, శిల్పాలు, నిర్మాణాలు, పురాణ ఇతిహాసాలు, సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవచ్చు. దక్షిణ విజయపురికి ఏడు కిలోమీటర్ల దూరంలో 'అనుపు' ఉంది. ఇది ఒక సహజ ప్రకృతి లోయ. ఎత్తైన కొండలు...మధ్య నాగార్జునుడు నెలకొల్పిన ఓపెన్ యూనివర్సిటీ ఆనాటి నిర్మాణశాస్త్ర విజ్ఞానానికి సాక్ష్యం. ఇక్కడ పురావస్తు శాఖవారేర్పాటు చేసిన నాగార్జునుడి స్థూపాలు చూడవచ్చు. **నాగార్జున సాగర్‌కు దిగువన** ఎత్తిపోతల జలపాతం ఉంది. ఋషులు తపస్సు చేసిన స్థలమని చెప్తారు. చంద్ర వంక ప్రాంతంలోని రాతి పొరల నుండి 75 అడుగుల ఎత్తునుంచి దూకే జలపాతాలు కనువిందు చేస్తాయి. టూరిజం శాఖ అమర్చిన రంగురంగుల విద్యుత్ కాంతులు మైమరిపిస్తాయి.

ఆరోగ్యం

జలకాలాటలలో...



– డా॥ ఆరవీటి రామయోగయ్య

ఇటీవల చాలా మంది అమ్మలు తమ బిడ్డలకు స్నానం ఎప్పుడు చేయించాలి? స్నానం తరువాత ఆయిల్ మసాజ్ చేయించవచ్చా? ఇలా ఎన్నో సందేహాలు వెలిబుచ్చుతున్నారు.

ముందు రోజుల్లో అమ్మమ్మలు చిన్నారులకు చక్కగా స్నానం చేయించేవారు. ఇప్పుడు అమ్మమ్మల సహకారం అమ్మలకు అంతగా లేదు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే ఇప్పటి అమ్మమ్మలకు చాలా మందికి చిన్నారులకు ఎలా స్నానం చేయించాలో తెలియదు. "ఏమో... నాకేం తెలుసు. మా పిల్లలకు అంతా మా అమ్మే చూసుకునేది" అని ఇప్పటి అమ్మమ్మలు అంటున్నారు. అందుకే చిన్నారుల స్నానం ఆయాలకు, పని మనుషులకు అప్పజెబుతున్నారు. వారికీ సరిగ్గా తెలియదు. అసలు వారికేమి శ్రద్ధ ఉంటుంది? చిన్నారులు వారి చిన్నారులు కాదు గదా!

స్నానం ఎవరికైనా మంచి రిలాక్సేషన్ ఇస్తుంది. ముఖ్యంగా చిన్నారులకు మరీ ఎక్కువగా ఇస్తుంది. కాబట్టి పిల్లల స్నానం గురించి అమ్మలు నేర్చుకుంటే బాగుంటుంది. పుట్టిన వెంటనే చాలా మంది పిల్లలకు ఎడాపెడా స్నానం చేయిస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. శిశువులు అమ్మ పొట్టలోని వెచ్చని వాతావరణం నుంచి అప్పుడే బయటపడ్డారు. వారికి ఈ ప్రపంచంలో వెంటనే వెచ్చదనం కలిగించాలి. మెత్తని టవల్‌తో చిన్నారిపైన ఉండే ద్రవాలను మెల్లిగా వత్తాలి. రుద్దరాదు. పలుచని పొడి గుడ్డలు పొరలుపొరలుగా మలిచి చిన్నారులను చుట్టి ఉంటాయి. పుట్టిన వెంటనే స్నానం చేయిస్తే శిశువులు 'హైపోథెర్మియం' అనే ప్రమాదకరమైన వ్యాధికి గురవుతారు. ఈ వ్యాధితో ఎంతోమంచి పిల్లలు మరణిస్తున్నారు.

వారం రోజుల వయస్సు పూర్తయ్యేవరకూ చిన్నారులకు స్నానం చేయించవద్దు. మెత్తని గుడ్డను వేడి నీటిలో ముంచి నీటిని పిండి చిన్నారిని సున్నితంగా శుభ్రం చేయాలి. అప్పుడే పుట్టిన బిడ్డకు శరీరంపైన తెల్లని 'వెర్నిక్స్ కేసియోసా' ఉంటుంది. ఈ పదార్థం చిన్నారికి మంచి రక్షణనిస్తుంది. అదే నిదానంగా పోతుంది. తీసివేయరాదు. పుట్టిన తరువాత మొదటి కొన్ని గంటలు శిశువులను ఎక్కువగా కదిలించరాదు. ఎక్కువ మంది ఎత్తుకోరాదు. శుభ్రమైన చేతులతోనే తాకాలి.

ఒక వారం తరువాత వారికి స్నానం చేయించడం మొదలు పెట్టాలి. రోజుకొకసారి చేయిస్తే సరిపోతుంది. చాలా మంది రోజూ తలస్నానం చేయిస్తారు. తలస్నానం వారానికొక రోజు చేయిస్తే చాలు. తరతరాలుగా అమ్మమ్మలు చిన్నారులను కాళ్ళపైన బోర్లా పడుకోబెట్టి స్నానం చేయించడం ఆనవాయితీ. ఇది చాలా మంచి పద్ధతి. ఇందువల్ల ప్రమాదాలు జరగవు. చిన్నారులు సొంతంగా కూర్చునే వరకూ ఈ పద్ధతి మంచిది. ఈ పద్ధతిలో చిన్నారులను పూర్తిగా మెత్తని గుడ్డతో తుడిచి కాళ్ళపై నుంచి తీస్తే మంచిది. సబ్బునీరు, మురికినీరు, ఆయిల్‌తో కలిపిన నీరు చిన్నారుల ముక్కులోకి, నోట్లోకి పోకుండా జాగ్రత్త పడాలి.

పసివారికి తొట్టి స్నానం బాగుంటుంది. ఇప్పుడు చాలా మంది ఇలానే చేయిస్తున్నారు. రకరకాల తొట్లు అందుబాటులో ఉన్నాయి. అందరికీ అందుబాటులో ఉండే ప్లాస్టిక్ తొట్లు లభిస్తున్నాయి. తొట్టిలో మూడింట రెండు వంతుల నీరు పోయాలి. తొట్టి స్నానంలో చిన్నారులు నీటిలో మునగకుండా చూసుకోవాలి. ముఖం నీటి బయట ఉంచాలి. చిన్నారుల తొట్టి స్నానంలో చిన్నచిన్న ప్లాస్టిక్ బొమ్మలు నీటిలో వేయాలి. ఆడనివ్వాలి. దీని వల్ల మంచి రిలాక్సేషన్, వ్యాయామం అవుతుంది.

చిన్నారులకు రోజూ ఒకే సమయంలో స్నానం చేయించాలి. పాలు తాపకముందే స్నానం చేయిస్తే మంచిది. పాలు పట్టిన తర్వాత స్నానం చేయిస్తే పాలు వాంతి చేసుకుంటారు. పిల్లల స్నానానికి వాడే నీరు చల్లగా ఉండరాదు. చాలా వేడిగా కూడా ఉండరాదు. కొద్దిపాటి వెచ్చగా ఉంటే సరిపోతుంది.

ఎలాంటి సబ్బు వాడాలి? మార్కెట్లో 'బేబీ సోప్స్' అని వస్తుంటాయి. పేరును బట్టి ప్రత్యేక ప్రయోజనాలు ఏమీ లేవు. ఏ సబ్బు అయినా ఒకటే. గ్లిసరిన్ ఎక్కువగా ఉండి, సెంటు వాసన లేని సబ్బులు చర్మానికి మంచిది. చాలా మంది తల్లులు స్నానం చేయించి శరీరం నిండా టాల్కం పౌడర్ పూస్తారు. దీని వల్ల పెద్దగా ప్రయోజనం ఏమీ ఉండదని గుర్తించాలి. కొన్ని సార్లు ఎలర్జీ కూడా కలగవచ్చు. చర్మపు ముడతల్లో చేరి ఇబ్బంది కల్గించవచ్చు. పౌడర్ రాయాలని మరీ ముచ్చట పడితే చాలా కొద్దిగా, తేలికగా రాస్తే సరిపోతుంది.

స్నానం చేసిన తర్వాత చాలా మంది పిల్లలకు సాంబ్రాణి పొగ వేస్తుంటారు. సాంబ్రాణి పొగవల్ల ఎలాంటి ప్రయోజనం లేకపోగా కంటి జబ్బులు వచ్చే ప్రమాదముంటుంది. పిల్లలకు కొందరు కాటుక పెడతారు. కాటుక వల్ల కూడా ప్రయోజనాలు లేకపోగా కంటి జబ్బులు వస్తాయి. స్నానం చేయించడం వల్ల మీకు, మీ బిడ్డకు ఆనందం, ఆరోగ్యం కలిగేలా ఉండాలి. ఇందువల్ల ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్త పడాలి.

❀

కథ

యర్నాగుల సుధాకరరావు

"నిన్నటి వదినచాటు బిడ్డ ఈ రోజు ఆ అన్నావదినల పాలిట ఆర్థిక భూతమయ్యాడు" అని అనుకున్నారు బంధువులు.

"నాకు కావల్సిన ఆస్థి నేను కోరితే... మా వదిన ఏకంగా వారి పుట్టింటి వారిని పిలిచి పంచాయితీ పెట్టింది. నా ఆస్థి నాకు ఇవ్వరా" అన్నాడు రామరాజు

గుండెలు నిండుగా...

"మీరెవరూ నా తమ్ముణ్ని పల్లెత్తు మాటనొద్దు. ఆస్థిలో వాటా అడగడం వాడి తప్పేంకాదు. అది వాడి హక్కు. వాణ్ని ఇంజనీరు చదివించాను. ప్రయోజకుడయ్యాడు. పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు. ఈ రోజు వాడికి మనం పడే బాధలేమీ అక్కర్లేదు. మనల్ని చూడాలని... సాయం చేయాలని వాడికి లేదు.వాడు కోరినట్లు నాకున్న ఆరెకరాల్లో మూడు... అలాగే రెండిళ్లల్లో... ఒకటి. పశువులు సగం. తోటలో సగం నేనివ్వాలనే నిర్ణయించుకున్నాను" ఇంటి మధ్య నిలుచుని పెద్దగొంతుతో చెప్పాడు రాఘవయ్య.

"మీరు ఆ విశ్వాసఘాతకుడు అడిగినదంతా ఇచ్చేస్తే నేనూ నా పిల్లలూ ఏ నుయ్యో గొయ్యో చూసుకోవాలి. మీ తమ్ముడి చదువుకు చేసిన అప్పింకా బ్యాంకులో రుణంగానే ఉంది. వాణ్ని నా కొడుకులా చూశానే...

వాడి ఫీజులకు నా బంగారాన్నే ఇచ్చానే... అదంతా మర్చిపోయి తనకు రావల్సిన ఆస్థి పూర్తిగా ఇవ్వాలని ఖరాఖండిగా ఉత్తరం రాస్తాడా? వాడు మనిషి కాదు...ఉన్నందంతా వాడికే ఇచ్చి నా పిల్లల నోట్లో మట్టికొట్టాలా" అని ఏడుస్తూ తలపట్టుకుంది సుజాత. ఆమె అన్నాదమ్ములు అమెనోదార్చారు.

"తమ్ముడిలా ప్రవర్తిస్తాడని నేనూ అనుకోలేదు. సరే! వాడి కోరిక ప్రకారమే వాడి ఆస్థి వాడికిచ్చేయ్... మనకున్న దాంతోనే మనం సంతృప్తి చెందాలి" అని రాఘవయ్య భార్యకు నచ్చజెప్పాడు.

అప్పుడే దిగాడు రామరాజు.

భయంగా చూశారంతా!

"నిన్నటి వదినచాటు బిడ్డ ఈ రోజు ఆ అన్నావదినల పాలిట ఆర్థిక భూతమయ్యాడు" అని అనుకున్నారు బంధువులు. ఇరుగుపొరుగు వారు రాఘవయ్య మాటను కాదనలేక ఊరుకున్నారు. లేకుంటే ఈ పాటికంతా నాలుగురకాల కరుకు మాటలతో బుద్ధొచ్చేలా చేసేవారు?

రామరాజు ఇంటి మధ్య నిలబడ్డాడు.

"నాకు కావల్సిన ఆస్థి నేను కోరితే... మా వదిన ఏకంగా వారి పుట్టింటి వారిని పిలిచి పంచాయితీ పెట్టింది. నా ఆస్థి నాకు ఇవ్వరా" కొంచెం కటువుగా వ్యంగ్యంగా అడిగాడు.

"రేయ్ తమ్ముడూ... ఇక మాటలనవసరం. నీకు రావల్సినదంతా ఇదిగో.... ఈ పత్రాలపై రాసి పెద్దల సంతకాలతో సిద్ధం చేశాను. అయితే నా కోరికొకటుంది. నీకెలాగూ ఢిల్లీలో ఉద్యోగం. ఇక్కడ పొలం పని చేయలేవు. నాకే ఇస్తే ఏడాదికి నీకు పంటరాబడి పంపుతాను" ప్రాధేయపూర్వకంగా అడిగాడు పత్రాలు అందిస్తూ...

ఇక తట్టుకోలేకపోయింది సుజాత...

"ఏరా! తండ్రిలాంటి అన్న నీ పొలమిస్తే దున్నుకుంటానని అడిగితే ఆలోచిస్తున్నావా? నా కడుపు మాడ్చుకుని తిండి పెట్టానురా నీకు! కొడుకనుకుని పెంచితే కొరివై మా బతుకులపై నిప్పులుపోస్తున్నావు కదరా..." అని తలకొట్టుకొని ఏడ్చింది.

"వదినా ఆగు...." పత్రాలు అటూ ఇటూ తిప్పి చదివాడు

సుజాత అన్నాదమ్ములు అగ్నిశిఖల్లా మండిపడుతున్నారు. బావ రాఘవయ్యను చూసి కోపాన్ని అదుపుచేసుకుంటున్నారు. ఇరుగుపొరుగు వారు అసహ్యంగా చూస్తున్నారు రామరాజువైపు.

రామరాజు గొంతు సవరించుకుని, "అంతా వినండి. నాకు కావల్సింది నాకు ఇచ్చేశారు.... మా వదిన శాపనార్థాలు కూడా పెట్టేసింది... ఈ ఆస్థులను నేను ఎవరికైనా, ఎంతకైనా అమ్ముకోగలను..."

ఉత్కంఠగా అంతా వింటుంటే...

రాఘవయ్య ప్రశాంతంగా తమ్ముడి వైపుచూస్తున్నాడు. అతని మాటలనాసక్తిగా వింటున్నాడు. సుజాత కనుగుడ్లనిండా నీరు వరదలా తన్నుకొస్తోంది.

"ఏ తల్లైనా ప్రసవించేటప్పుడు నరకయాతన అనుభవిస్తుంది. కానీ... నా వదిన నన్ను కొడుకులా పెంచినందుకు నేను చదివి ఉద్యోగంలో చేరేవరకూ ఆ ప్రసవ నరకం అనుభవించింది. తన మెళ్లో బంగారం నా చదువుకు ఖర్చు చేసింది. ఇక నా అన్న ఏ వ్యసనమూ లేనివాడు. నా చదువు కోసం అప్పుచేశాడు. మీ అందరి ముందు నా అన్నావదినల గొప్పతనం చాటాలి. అలాగే ఈ ఆస్థిని వదులుకోవాలనే నిర్ణయం తెలియజేయాలి. అందుకే ఇంతవరకు ఖరాఖండిగా వ్యవహరించాను" అని చెప్పి పత్రాలు వదినకే ఇచ్చేశాడు.

అంతా నిశ్చేష్టులయ్యారు.

"ఏదో చదివించి తమ్ముడు ఆస్థి కొట్టేశారు అనే అపవాదు మీ నుంచే వచ్చేది. అందుకే ఇలా చేశాను" అని బంధువులతో అంటే వాళ్లు గలగలా నవ్వేశారు రామరాజు మాటలకు.

"అరరే వాడి మనసు తెలుసుకోకుండా ఏదేదో అనేశానే" అని మనసులో అనుకున్న సుజాత రామరాజు ముఖాన్ని ప్రేమగా తడిమింది వర్షిస్తున్న కళ్లతో.

పప్పెట్ ఇంటర్వ్యూ

సింధు

అమ్మ రాజ్యం కోసం...



ఎప్పుడూ ఎంతో హుందాగా, ధీమాగా జమ్మిచెట్టు మీదనున్న భేతాళుణ్ని సమీపించే విక్రమార్కుడు ఈ పర్యాయం అందుకు భిన్నంగా పరుగుతీశాడు. ఆయన కళ్ళల్లో కలవరం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. భీతిల్లిన ఛాయలు ముఖంలో దాచుకోవాలన్నా దాగడం లేదు. అడుగడుగునా, అణువణువునా తత్తరపాటు కనిపిస్తోంది. మాటల్లో తడబాటు మనసులో ఆందోళన ప్రతిబింబిస్తోంది. విక్రమార్కుని ఈ స్థితికి ఈ సారి భేతాళుడే జాలిపడ్డాడు. చెట్టుమీద నుంచి ఎగిరి తనంతటతానుగా విక్రమార్కుని భుజమ్మీదికి చేరాడు. “ఇప్పుడు చెప్పు రాజా. ఏమా తత్తరపాటు? ఎందుకా ఆందోళన? వీర, శూర, పరాక్రమ క్షేత్రాన కరవాలం చేబూనితే పరాభవమెరుగని విక్రమాదిత్యునికి ఇంతటి ఆందోళనా....” భేతాళుడు ఇంకా ఏదో చెప్పబోతుండగానే “అవును భేతాళా. కలలోనైనా భూత, ప్రేత, పిశాచాలు నా దరి చేరడానికి భయపడతాయి. అలాంటిది ఈ దినాన.... గాఢంగా నిద్రిస్తున్న వేళ... విచిత్రమైన ఆకారాలు.... నెత్తిమీద మకుటాన్ని పోలిన టోపీలు... చేతిలో కరవాలానికన్నా కరకుగా ఉండే... ఆ... లాఠీలు... ఇంకొందరి దగ్గర ఢాం శబ్దాల బందూకులు... ఖాకీ యూనిఫాంలో ఉన్న కొత్తరకం పిశాచాలు నన్ను చుట్టుముట్టాయి. మామూలు పిశాచాలు నోరువిప్పి హూంకరిస్తే జడిసి దూరంగా జరిగేవి. కరవాలం ఝుళిపిస్తే ఏకంగా పరుగు తీసేవి... ఈ కొత్తరకం పిశాచాలు కాళ్ళూ చేతులకేవో బంధనాలు బిగించాయి. నోరెత్తకుండా అదేదో ఒకరకమైన పట్టీని అంటించాయి. కదలబోతే లాఠీలతో పొడిచాయి. కదలనివ్వని, మెదలనివ్వని, నోరెత్తనివ్వని... అదో రకమైన మానవేతర (పౌరహక్కుల్లేని) నిర్బంధం....” అంటుండగానే భేతాళుడు అందుకున్నాడు.

“అర్థమైంది రాజా. ఈ మధ్య ప్రజా పాలకుల ఇంటర్వ్యూలకొస్తున్నావు కదా! అక్కడి పరిణామాలు ఈ కొత్త రకం పిశాచాల రూపంలో నీముందు ప్రత్యక్షమై ఉంటాయి. అవీ...” అంటుండగానే విక్రమార్కుడు “అదేంటి భేతాళా! విచిత్రమైన కథనం వినిపిస్తున్నావు?” అని ప్రశ్నించాడు. “పూర్తి వివరాలు నీకర్థం కావాలంటే... పద హోం మంత్రిని ఇంటర్వ్యూ చేద్దాం” భేతాళుడు రిపోర్టర్ అవతారంలోకి, విక్రమార్కుడు కెమెరామెన్ రూపంలోకి మారారు. భేతాళ విక్రమార్క (బివి) టీవీ తరపున హోం మంత్రి ఎదుట ప్రత్యక్షమయ్యారు.

బి.తాళ్ : సార్ ... మీరు ఏ పరిస్థితుల్లో మావోయిస్టులు, మరో ఏడు సంస్థలపై నిషేధం విధించారు?

హోం మంత్రి : ఏ పరిస్థితులా... హింసతో రాష్ట్రాన్ని తగులబెడుతుంటే... ఏం పిచ్చి ప్రశ్నవేశావయ్యా?

బి.తాళ్ : (‘చెప్పడం చేతకానోళ్ళకు అన్నీ పిచ్చి ప్రశ్నల్లానే కనిపిస్తాయి’ మనసులో అనుకుంటూ) అవును సార్. పొరపాటే... ఇంతకీ ఏయే సంస్థలను నిషేధించారు సార్?

హోం మంత్రి : అదేనయ్యా! మావోయిస్టులు... వాటి అనుబంధ సంస్థలు... అన్నీ తుపాకులు పట్టేవేనయ్యా... ఇదిగో మళ్ళీ మళ్ళీ అడక్కు... గతంలో నిషేధించిన వాటినే ఇప్పుడూ నిషేధించాం.

బి.తాళ్ : (‘ఓహో... నిషేధించిన వాటి పేర్లు కూడా తెలీని ‘హోం... మంత్రి’ అన్నమాట’ మనసులో మాటను అక్కడే అదిమిపెట్టి) మీరు నిషేధించిన విరసం వాళ్ళు... తుపాకులు పట్టేవాళ్ళా? రచయితలు కదా!... (సందేహం పూర్తి కాకుండానే)

హోం మంత్రి : హహ్హహ్హా.... వాళ్ళు రచయితలా... కలాలు పట్టడం మానేసి గళాలు విప్పడం నేర్చుకున్నారు కదయ్యా.... మావోయిస్టు ప్రతినిధులుగా వీధుల్లో గోల తప్ప... ఇంటి పట్టునుండి చేసిన రచనలేవో చెప్పు. అయినా వాళ్ళు కలం పట్టినా... గళం విప్పినా.....‘ఆయుధం పట్టు... గిట్టని వాణ్ణి మట్టు పెట్టు’ అనేకదయ్యా రచ్చచేసేది? అలాంటి వాళ్ళను నిషేధించొద్దా?

బి.తాళ్ : అవునవును సార్, నిషేధించాల్సిందే. ఎదుటి వాడికి బతికే హక్కు లేకుండా చేసేటోళ్లకు... వారూ బతికేహక్కు... మీ రాజ్యం విశిష్టతంటే అదే సార్. సర్సరే. దాన్నొదిలేద్దాం. వాళ్ళు క్రిమినల్సని మీ సీఎమ్మే తీర్మానించి, పోలీసులకు చెప్పకుండా వాళ్ళనింటర్వ్యూ చేయడమేంటని ప్రశ్నించడం రచయితల, జర్నలిస్టుల హక్కును హరించడం కాదా సార్.

హోం మంత్రి : కానే కాదు. ఎందుకంటే... చెప్పినట్టు విననందుకు వాళ్ళనేమైనా ఎన్‌కౌంటర్లు చేసి చంపామా? ప్రాణాలతో ఉంచే మా అభిప్రాయం చెప్పాం. ఇది ప్రజాస్వామ్యం కానట్టు, మీరనేదే ప్రజాస్వామ్యమైనట్టు ఇష్టమొచ్చినట్లు మాట్లాడతావేమయ్యా (ఉన్నట్టుండి కళ్ళు చింతనిప్పులయ్యాయి)

బి. తాళ్ : అంటే... ఎన్‌కౌంటర్ చేయడం అప్రజాస్వామికమనీ, పోలీసు పాలన అనీ అంగీకరిస్తున్నారా?

హోం మంత్రి : ఆ...ఆ... ఇదిగో బేతాళూ. నీ ప్రశ్నలు చూస్తుంటే నువ్వు నాకూ, సిఎమ్‌కూ ఏవో ఉద్దేశాలు ఆపాదించే ప్రయత్నం చేస్తున్నట్టున్నావ్? జర్నలిస్టులు కూడా మేం చెప్పింది రాయాలి గానీ, అనవసర ప్రశ్నలు వేయకూడదయ్యా... కాస్త ప్రజాస్వామ్యాన్ని పాటించడం నేర్చుకోండయ్యా.

బి. తాళ్ : అంటే... ప్రభుత్వం అనుమతించిన మేరకే పత్రికా స్వేచ్ఛా...

హోం మంత్రి : ఆపవయ్యా బి.తాళూ. నేను ముందే అన్నట్టు నువ్వేదో కుత్ర బుద్ధితో ప్రశ్నలేస్తున్నావ్. వీటిని గురించి ఆలోచించే తీరిక మాకు లేదు. సిఎమ్మైనా, నేనైనా డిజిపి రాసిచ్చిన స్క్రిప్టు మేరకే మాట్లాడాం. అనవసర ప్రశ్నలతో విసిగించకుండా ఇంకా నీకేవైనా అనుమానాలుంటే డిజిపినడుగు.... (తన చాకచక్యపు సమాధానానికి తానే మురిసిపోయాడు.)

బి. తాళ్ : అది కాద్సార్.... డిజిపి... పాలించడం....

హోం మంత్రి : ఇక నోరెత్తితే ఒప్పుకోనన్నానా (అప్పటికే హోం మంత్రి ముఖం కందగడ్డలా మారింది) నేనూ మా సీఎమ్ తొందరగా ఇందిరమ్మ రాజ్యం తేవడంలో తీరికలేకుండా ఉన్నాం. అందుకోసం పల్లెబాట, నగరబాట, ప్రాజెక్టుల బాట, అప్పుల బాట, ప్రపంచ బ్యాంకు బాట, అబద్ధాల బాట... (వెంటనే నాలుక్కరుచుకుని) అదేనయ్యా ప్రజాహితానికి బ్యాంకు సూచనల నిబద్ధతల బాటలో... పరుగెత్తీ... పరుగెత్తీ... (అంటుండగానే)

బి. తాళ్ : థ్యాంక్స్ సార్! (మరో మాట కోసం ఎదురు చూడకుండా ఇద్దరూ “హోం” నుంచి బయటికి పరుగుతీశారు.

“ఇప్పుడు చెప్పు రాజా! నీ భయం తీరిందా! నిజం తెలిసిందా! నిషేధాన్ని అమలుచేసే పాలనను పోలీసుల చేతికివ్వడంతో కొత్తరకం పిశాచాలు... మన లోకాన్ని మించిన భూత, ప్రేత, ఖాకీ పిశాచాలు నిన్ను భయపెట్టాయి. అవి సంచరిస్తున్నంతకాలం మనకి దురవస్థ తప్పదు. మావోయిస్టు అయినా జర్నలిస్టు అయినా ఏదేతైనేం “చివర్లో అన్నీ... యిస్టులే” కదా అనే భావం తప్ప అంతకుమించి ఆలోచించగలిగే బుర్రలు వాటికుండవు. కాలూ చెయ్యీ కదపనివ్వడమే కాదు, నోరు కూడా మెదపనివ్వవు....” అంటూ భేతాళుడు వివరిస్తుండగానే “ఓహో! ఇందిరమ్మ రాజ్యానికి ఇలా నడిపిస్తున్నారా” అని విక్రమార్కుడన్నాడు. దీంతో ఈ రాజుకు ఇంతకుమించి అర్థం కాదులే అనుకుంటూ భేతాళుడు తుర్రున పారిపోయి చెట్టుమీదకు చేరాడు.

తెంగ్లీష్

డా॥ జె.పి. వైద్య

మార్నింగ్ సిక్‌నెస్...!

ఎక్కడో చదివినట్టు జ్ఞాపకం...

"నాకు దరిద్రం చుట్టుకోగానే అన్ని రోగాలూ పోయాయి...రోగాలనూ జాడ్యాలనూ భాగ్యవంతులు పోషించగల్గుతారు. కాని, మాలాంటి బీదవాళ్లు ఎలా పోషించగల్గుతారు. 'సర్వే గుణా: కాంచన మాశ్రయంతే'...అన్నందుకోసమో వెధవ రోగాలు కూడ 'కాంచనాన్నే' ఆశ్రయించు కొనే ఉంటాయి అనుకుంటా"

ఈ 'డైలాగు' వెయిటింగ్ రూంలో ఒక బవిరిగడ్డం పెరిగిన పేషెంట్, పక్కనే 'హుష్'...'హుష్' అని చేతిలో పేపరుతో గాలి విసురుకుంటున్న మరో పేషెంట్ జోలెలో పడేసాడు..

ఆ సదరు పేషెంట్ 'హుష్'ను కాసేపు ఆపి, పేపరును మడచి - కళ్లు మూసుకొని 'సృష్టి రహస్యం' తెలిసినట్లు, అర్ధ నిమీలిత నేత్రాలతో 'జవాబుదారీ డైలాగ్' విసిరి పడేసాడు. "పేషెంట్ మంచాన పడేదాకా వైద్యులతో పని లేదు. రోగి మంచాన పడ్డాక వైద్యులేం చేస్తారు?–" అందాకా దుప్పటి కప్పుకొని బెంచి నానుకొని కునికి నిద్ర పోతున్న మరో పేషెంటు అందుకున్నాడు..

కార్పొరేట్ హాస్పిటల్స్‌లో, ప్రభుత్వ ఆసుపత్రులో చావుదెబ్బలు తిని, భరించి, బతికి బయట పడ్డా... అక్కడ దోపిడి బాధలు ఇంకా తాజాగా ఉన్నట్టున్నాయి. పిలవని పేరంటంగా, అడగని సలహాలా, తన కామెంట్స్‌ను మూటగట్టి - మధ్య మధ్య 'ఖళ్'...'ఖళ్' అనే దగ్గుల పార్శ్వ సంగీతంతో జత కూర్చి మరీ సంధానించాడు.

"డాక్టర్లు ఏం చేస్తరా? బాబూ! 'మోఖా' దొర్కుతే చంద్రుణ్ణీ - సూర్యుణ్ణీ పట్టుకొని 'గ్లూకోజ్' ఎక్కిస్తరు వాళ్లు...బమ్మిని తిమ్మి చేసే వకీళ్లుంటరు అని చెప్తరు..ఆ 'తిమ్మిగాడ్ని' చిప్ప చేతుల పట్టుకొని జిందగీ అంతా పిసపిస తిరిగేట్టు గూడ చేస్తరు వాళ్లు..సర్ది అయిందని 'దౌఖాన్ల' శరీకై - మొత్తం ప్రాపర్టీ అమ్ముకొని డాక్టర్ల పీసులూ, మందులకూ మునగ్గొట్టి...చిప్ప చేతులల్ల పడ్డది..రోగం పూర్తిగ తగ్గింది..గసుంటి పేషెంట్లను నేను చూశిన..గా దౌఖాన్ల ఒక్క గంట..గీ దౌఖాన్ల ఇంకొక గంట అనుకుంట 'గంటల' హిసాబ్ తోటి కార్లల్ల యమస్పీడ్‌గా ఉర్కే డాక్టర్లున్నంత వరకు 'రోగాలు' సుఖంగ ఉంటయి...ఫికరు చేయకుర్ని..."అని ఆవేశంగా ఒర్రి...ధకాయించి..బెంచికి ఒరిగి పండుకున్నడు ఆ పేషెంట్...

చేతిలో పేపర్ను మడచీ - మడచీ 'రంగూ' - 'కళ' - 'వార్తలు' లేకుండా చేసిన ఒక 'ఇన్‌షర్ట్' ఎదురుగా నిలబడి ఆశ్చర్యం +విచారం+కోపం+ఇంకా అర్థం కాని భావాలను వెదజల్లి విజృంభించాడు...

"యూ మీన్..! డాక్టర్స్ వర్క్ ఫర్ ఘంటా? వన్ 'ఘంటా' దిస్ హాస్పిటల్..? వన్ 'ఘంటా' దట్ హాస్పిటల్ ! టోటల్ ట్వెంటీఫోర్ ఘంటాస్ వర్కింగ్ వర్కింగ్ అండ్ వర్కింగ్ ! పూర్ ఫెల్లో ..! డాక్టర్ ఈజ్ గాడ్..! యూసీ ! డాక్టర్ ఈజ్ ఎ గాడ్ ! నాట్ ది గాడ్ విత్ కిరీటా అండ్ 'చమక్-చమక్స్' బిహైండ్ హెడ్ ! నాట్ ది గాడ్ విత్ ఫోర్ హ్యాండ్స్ అండ్ ఏట్ హాండ్స్! డాక్టర్..! డాక్టర్ ఈజ్ ఎ లివింగ్ గాడ్! మేకింగ్ ది రోగం 'గాయబ్' అండ్ ది పేషెంట్ హ్యాపీ"!

ఈ 'ఖిచడీ ఇంగ్లీష్+డాక్టర్ సోదీ' విని ఒళ్లు మండిన పాత పేషెంటొకాయన కర్ర ఊతంతో కదిలి వచ్చి కోపంగా తన ఉక్రోశాన్ని కక్కాడు..."ఏందయ్యా! గల్ఫ్ ఏజెంట్ల తీరు షురు చేశినవ్? మేకింగ్ ది రోగం 'గాయబ్' అండ్ మేకింగ్ ది పేషెంట్ 'హ్యాపీ' అన్నవ్ లే?" కోపంతో లుంగీని మోకాలు దాకా ఎత్తి, కర్ర వూపుతూ అరిచాడు.

"స్మాల్ దెబ్బా ! ఆఁ వేరీస్మాల్ దెబ్బా..! అదీ రైట్ సైడ్ పుట్ మీద..! లెఫ్ట్‌సైడ్ కాలు మోకాలు దాకా చెట్టునరికి నట్టు నరికాడయ్యా...! నౌ ఐయామ్ ఎ 'కుంటి ఫెల్లో' ! డేలీ హాస్పిటల్...డేలీ హార్ట్..! అర్థమైందా ! అక్కడా 'గాడ్' లేడూ..ఇక్కడా 'గాడ్' లేడు...! ఎవ్వెరీ వ్హేర్ వ్యాపారం..వ్యాపారం..వ్యాపారం...నో మానవతా ! థూ..!"

అంతలో నిర్వేదంగా అటెండర్ గొంతు విన్పించింది..."డాక్టర్ సాబొచ్చిన్రు.." అని..!

ఉన్నట్టుండి గోల ఆగిపోయింది...'ఇన్‌షర్ట్' లోపలికెళ్లి డాక్టరు గారి ముందర మెత్తటి కుర్చీలో సుఖాసీనుడై ప్రారంభించాడు...

'గుడ్ మార్నింగ్ డాక్టర్..!'

'యస్!యస్! వెరీ గుడ్ మార్నింగ్ సర్..! చెప్పండి..! వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ? ఏం ప్రాబ్లం..?' అన్నారు డా.గారు సౌమ్యంగా...

'ఇ..! ఇ...!"

'చెప్పండి...డాక్టర్ల దగ్గర సిగ్గూ-సంకోచం ఎందుకండీ..మీ ప్రాబ్లం చెప్పండి..' అన్నారు డా.గారు చిరునవ్వుతో.



ఐ . . ఐ . . మార్నింగ్ సిక్‌నెస్..అండీ..!'

డాక్టర్‌గారు కుర్చీలోనే అదిరి పడి, 'మీకు..మీకు..మార్నింగ్ సిక్‌నెస్సా?' అన్నారు. అనకేంచేస్తారు.

'నో!నో! అంటే యస్సండి..! మార్నింగ్ సిక్‌నెస సిన్స్ లాస్ట్ ఈవెనింగ్ అండీ...యూసీ సర్..బాడీ అంతా స్ట్రేంజీ ఫీలింగండీ...పొట్టంతా టైటండీ..శ్వాస వెరీ డిఫికల్ట్‌ండీ..ఇన్ డిఫికల్ట్...ఔట్ డిఫికల్ట్..కడుపంతా వెరీ వెరీ క్యాచింగండీ...లిటిల్ లిటిల్ పేనండి..మోర్ నౌ ఇన్ ది మార్నింగ్ అండి..దిస్ ఈజ్ మై స్వాడ్
స్టోరీ ఆఫ్ మోర్నింగ్ సిక్‌నెస్‌ండీ..' అన్నాడా ఎన్‌షర్ట్ శాల్తీ ఎలియాస్ పేషెంట్.

డాక్టరు గారు మళ్లీ సౌమ్యంగా నవ్వి..సదరు 'ఇన్‌షర్ట్' శాల్తీ 'బెల్ట్' లూజ్ చేసేసరికి...

'ఆహాహా! ఫైన్ అండీ..మోర్నింగ్ సిక్‌నెస్ గాన్ అండీ' అని ఈ చెవి నుంచి ఆ చెవి దాకా చిరునవ్వు వెలిగించాడు..

డాక్టర్ నవ్వుతూనే చురక అంటించారు...'మీ మార్నింగ్ సిక్‌నెస్‌తో ఇంగ్లీష్‌ను 'సిక్' చేసారండి..' అని.

అయినా అర్థంకాలేదా ఇన్‌షర్ట్‌వాలా పేషెంట్‌కు. డాక్టరంటే మాటలా...ఇంగ్లీషుతో మాట్లాడితేనే మనకూ స్టేటస్సూ అనుకునే టైపు కదా....అందుకని ఆయనకు అర్థం కాలేదుమరి!

ఇంతలో ఒకావిడ ఆపసోపాలు పడుతూ వచ్చింది. డాక్టర్‌గారి ఎదురుగా ఉన్న మరో కుర్చీలో కూర్చోలేక కూర్చుంది.

ఆమెను చూపిస్తూ..."చూడు మిస్టర్ ఇన్‌షర్ట్...ఈమెకూ మోర్నింగ్ సిక్ అన్నారు. అంటే వేవిళ్ళు. ఇప్పుడావిడకు మూడోనెలన్నమాట. మరి నువ్వూ మోర్నింగ్ సిక్కయ్యానంటున్నావు కదా...మళ్లీ అలా అనకు ఎన్నో నెలా అని అడగాల్సివస్తుంది" అన్నారు.

అప్పటిగ్గానీ మన తెంగ్లీష్ ఇన్‌షర్ట్ మేన్‌కి వెలగలేదు. ❀

ఓ ఊరి కథ

హేమలత

శిల్పకళా నిలయం 'పిల్లల మర్రి'

అనేక శతాబ్దాల కిందట... ఈ గ్రామంలో ఎటుచూసినా ఏడు ఆమడల దూరంలో ఓ మర్రిచెట్టుండేదట! ఇక్కడే చెవ్విరెడ్డి అనే వెలమ దండనాయకునికి బేతాళుని నిధి దొరికిందట. ఈయన పద్మనాయక వంశం మూలపురుషుడనీ, ఇతని వంశీయులంతా రాజులయ్యారని ఈ గ్రామస్థులు చెప్పుకుంటారు. చదువుతుంటేనే ఏదో బేతాళకథలా అన్పిస్తోంది కదూ. ఈ గ్రామం పేరే పిల్లల మర్రి. ఈ మర్రిచెట్టు వల్లే ఈ ఊరికాపేరొచ్చిందట. ఇక్కడికి మీరు వెళ్లాలంటే సూర్యాపేట పట్టణం నుంచి నాలుగు కిలోమీటర్లు ప్రయాణించాల్సిందే మరి.

మీరు ఎనిమిది వందల ఏళ్ల నాటి శిల్పకళను చూడాలనుకుంటున్నారా? అయితే ఈ గ్రామంలోకి ప్రవేశించాల్సిందే! ఇక్కడి శివాలయాలు శిల్పసంపదకు నిలయాలు. రాజుల ఔన్నత్యానికి దర్పణాలు. ఈ ఊరికి సరిగ్గా మధ్య భాగంలో... ఓ పెద్ద ప్రాకారం, మూడు అంతరాళాలను కలిగి ఉన్న ఓ త్రికూటాలయం కనిపిస్తుంది. దీని పేరే నామేశ్వరదేవాలయం. అలనాటి శిల్పుల ప్రతిభకు, వారి శిల్పకళా వైభవానికి ఈ దేవాలయం తార్కాణం. ఈ ఆలయ గోడలపై హంసలు, పద్మాలు, సుందరీమణుల నృత్యభంగిమలు మనకు కనిపిస్తాయి. ఈ శిల్పకళ ఎవరి కాలంనాటిదో మీరు గుర్తుపట్టారా? బుద్ధులకాలం నాటిది. ఈ శిల్పకళ... సహజ సౌందర్యం, సుందర దృశ్యాలు, పశుపక్ష్యాదుల మేళవింపు. అదే దీని ప్రత్యేకత. కాలానుగుణంగా భౌద్ధం స్థానాన్ని హైందవ మతమాక్రమించింది. తత్ఫలితంగా ఈ శిల్పకళా



రూపాంతరం చెందింది. ఇలా ఉత్తర దక్షిణ శిల్పకళా మేళవింపును ఆంధ్రదేశంలో ప్రవేశపెట్టిందెవరో మీరూహించారా? మన కాకతీయులు. వారి సామంతులు. వీరే ఈ తరహా శిల్పులనాదరించారు.

మన ఆంధ్రదేశాన్ని కాకతీయులు క్రీ.శ 1000నుండి 1324వరకు పరిపాలించాడు. వీరి సామంతులైన రేచర్ల వంశస్తులు నల్లగొండను పాలించారు. వీరే ఈ తరహా శిల్పులనాదరించారు. ఇక్కడి శిల్పుల మేధాశక్తికి పిల్లలమర్రి, నాగులపాటి అన్నారం గ్రామాల్లోని దేవాలయాలే నిదర్శనాలు. ఈ గ్రామంలోని నామేశ్వర దేవాలయాన్ని క్రీస్తుశకం 1220 లో రేచర్ల నామిరెడ్డి నిర్మించారు.

ఈ శిల్పాలకుపయోగించిన శిలలు నల్లని రాళ్లతో నిగనిగలాడుతూ కనిపిస్తాయి. వీటితోనే ఈ శిల్పాలు మరింత సౌందర్యంతో మనల్ని ఆకట్టుకుంటాయి. వీటి ఎంపిక, చెక్కడాలు, పరిమాణం వీటి అందాన్ని రెట్టింపు చేస్తాయి. ఈ ఆలయ ద్వారబంధాలు, శిలాతోరణాలపై భాగవత రామాయణ సన్నివేశాలు చెక్కారు. కుడ్యాలపై చిత్రలేఖన నిపుణత ప్రదర్శించారు. అప్పటి చిత్రకారులు వాడిన రంగులు రూపురేఖలు నేటికీ వెలసిపోలేదు.

ఈ గ్రామంలో మరో దేవాలయముంది. క్రీ.శ 1208 లో రేచర్ల చేతిరెడ్డి నార్య ఎరుక సానమ్మ నిర్మించారని గ్రామస్థులు చెప్పుకుంటారు. అందువల్లే దీనికి ఎరకేశ్వరాలయమని పేరొచ్చింది. ఈ రెండు దేవాలయాలు ఒకే విధంగా ఉండడంతో ఈ కళ స్వదేశీయమైందేనని అర్థమౌతుంది. రజాకార్ల బారిన పడినప్పటికీ ఈ దేవాలయాలకు పెద్ద నష్టం కలగలేదు. ప్రస్తుతం నామేశ్వరాలయం క్రింత 14 ఎకరాల భూమి ఉంది. ప్రస్తుతం ఈ శిల్పకళ ప్రవేశపెట్టిన రాజులూ లేరు. వారి రాజ్యాలూ నశించాయి. ఏదేమైనా వారాదరించిన శిల్పకళ ఇప్పటికీ మనల్ని అలరిస్తోంది. ❀

ఎవడ్రా తోసింది

ఒక చిన్న అమ్మాయి ప్రమాద వశాత్తూ నదిలో పడి మునకలు వేయసాగింది. చాలా మంది ఆ దృశ్యం చూస్తూ నిలబడ్డారే గాని ఏ ఒక్కరూ రక్షించే ప్రయత్నం చేయడం లేదు.

అంతలో ఓ వ్యక్తి గబాలున నీళ్ళలోకి దూకినట్లు దబ్బుమన్న శబ్దం. అతను ఎలాగోలా ఆ అమ్మాయిని ఒడ్డుకు లాక్కొచ్చాడు.

"శేభాష్.... పాప ప్రాణాలు కాపాడావు" అంటూ అందరూ అతన్ని అభినందించడం మొదలెట్టారు.

అప్పుడతను " అది సరేగాని ఇంతకూ నన్ను నీళ్ళలోకి తోసిందెవడ్రా?" అన్నాడు కోపంగా

-పెండెం జగదీశ్వర్

అవీ... ఇవీ

దాక్కో... దాక్కో....

రాఘవయ్య తన మనవడు సునీల్‌ను వెంటబెట్టుకుని మార్కెట్‌కు వెళ్ళాడు. మార్కెట్లో సునీల్ మాస్టారు ఎదురయ్యాడు.

వెంటనే సునీల్ "తాతయ్య ! మా మాస్టారు వస్తున్నాడు. నువ్వు వెంటనే దాక్కో" అన్నాడు.

రాఘవయ్య ఆశ్చర్యంగా "మీ మాస్టారు వస్తే నువ్వు దాక్కోవాలిగానీ నేనెందుకు దాక్కోవాలి ?" అనడిగాడు

అందుకు సునీల్ "మరేంలేదు మొన్న నువ్వు చనిపోయావని సెలవు పెట్టాన్లే" అని చెప్పాడు నిదానంగా.

బట్టతలపై జుట్టు మొలిస్తే అధికారం ?

బట్టతలపై జుట్టు మొలిపిస్తే అధికారం వస్తుందా? అలాంటి వారందరూ ఇటలీ వెళ్లాల్సిందే. ఎందుకంటే అక్కడి ప్రధాని బెర్లుస్కోని అదే చెబుతున్నారు. వచ్చే ఎన్నికలలో తన వారసుడిగా పోటీ చేస్తున్న అభ్యర్థికి బట్టతల ఉందట. దానిపై జుట్టుమొలిపిస్తే గెలుపు గ్యారంటీ అని రోజూ పోరుపెడుతున్నారట. ఇది నిజమేనని 35 ఏండ్ల బట్టతల ఏంజలియో అల్‌ఫానో అంగీకరించాడని లా రిపబ్లికా అనే పత్రిక తెలిపింది. ఆ సూచనను ఎవరూ తిరస్కరించలేరని కూడా అన్నాడు. బెర్లుస్కోని పెద్ద మీడియా సంస్థకు అధిపతి. ఎలా మేకప్ చేసుకుంటే టీవీలలో బాగా కనిపిస్తారో ఆయనకు చెప్పాల్సిన పని లేదు. అందుకు మేకప్ లేకుండా బయటకు అడుగుపెట్టరు. ఎన్నికలలో గెలవాలంటే బట్టతల ఉండకూడదని నమ్మిన సదరుప్రధాని గతేడాది జుట్టుమొలిపించే చికిత్స చేయించుకున్నాడట. గతేడాది బ్రిటీష్ ప్రధాని టోనీ బ్లెయిర్ ఇటలీ వచ్చినపుడు తన తలపై జుట్టును ప్రదర్శించారట.

- ఎంకె

వాస్తవం ఆగిపోయిన చిత్రం

వాస్తవాల్ని చూడనితనం వాళ్ల కళ్లనిండా
ఎంత నిరీక్షించినా మార్పురాని దృక్కులు
బతుకు బండెక్కి
నిజాల్ని మోస్తున్న నాకు వంటినిండా వ్రణాలే
ఆవేశంతో సలుపుతున్న దేహాన్ని మూటగట్టి
చూపుల దోసిళ్ల నుండి ఒలికిపోతున్న దృశ్యాల్ని
ఒక్కొక్కటీ ఏరుకుంటూ
న్యాయం ముందు మోకరిల్లుతాను
నిర్ధాక్షిణ్యంగా సత్యం ఉరితీయబడుతుంది
అన్యాయానికి సిగ్గుపడతాను
నా ప్రత్యర్థులు నవ్వుతుంటారు
నాలుక భుజానవేసుకున్న ప్రతీవాడు
వాళ్ల చూపులు...
మాటల్ని చిత్రీకరించుకుంటాయి
ఊహాల్ని బలవంతంగా కదిలే సంఘటనల్లోకి
పిండుకుంటాయి
వాళ్ల ముందున్నదే నిజం
ఎంత నియంత పోకడో
చెప్పడమేకానీ చెప్పిందినరు
ఇప్పుడు ప్రతీవారి కంట్లోనూ...
వాస్తవం ఆగిపోయిన చిత్రమే!!!

-కటుకోఝ్వల రమేష్

"సుజలాం సుఫలాం" అని ఎలా పాడనూ...?!



ఎస్. వెంకట్రావు

శాకాహారులమనిపించుకునే "వెజిటేరియన్లు" కూడా మాంసం తినే రోజులొస్తున్నాయి. ఏ జంతువునీ నరక్కుండా, కోయకుండా తోటల్లా పెంచుకునే వెజిటేరియన్ మాంసం వస్తోందిట... ఎలా అనుకుంటున్నారా... ఇది చదవండి మరి.

వెజిటేరియన్ మాంసం

వెజిటేరియన్-నాన్ వెజిటేరియన్ మీమాంస మనకు, అంటే భారతీయులకు కొత్తేమీ కాదు. వెజిటేరియనిజం ఈ దేశంలోనే పుట్టి ప్రపంచమంతా ప్రాచుర్యం పొందుతోందని నమ్మేవారు చాలామంది ఉన్నారు. కాని మన దేశంలోగాని, మరెక్కడన్నాగాని మానవుని సహజలక్షణం పూర్తి వెజిటేరియనిజం కాదు, పూర్తి నాన్ వెజిటేరియనిజమూ కాదు. మాంసాహారం, శాఖాహారం రెండూ మానవుల ఆహారంలో భాగాలు. మన దేశంలో కొంతమంది ఆవును పవిత్రమైన జంతువుగా భావిస్తారు గనుక గోమాంసభక్షణం 'పాపం' అంటారు. గోమాంసభక్షణ నిషేధం నుండి పూర్తిగా మాంసాహార నిషేధం వరకు వీరి జీవనవిధానం వెళ్ళిపోయింది. మరికొందరు పందిమాంసం తినడం 'పాపం'గా పరిగణిస్తారు. ఇవన్నీ మతపరమైన, సాంస్కృతికపరమైన నమ్మకాలు. నిజానికి మానవుని సహజ సంస్కృతి మాంసభక్షణమే. మన దేశంలో బుద్ధునికి ముందు గోమాంసాన్ని అందరూ భుజించేవారని చరిత్రకారులు చెబుతున్నారు. యజ్ఞయాగాదుల్లో వందల సంఖ్యలో గోవులను చంపి తినడం వల్ల, అది కూడా ఒక అనాచారంగా మారడం వల్ల బౌద్ధం దీనిపై తిరుగుబాటు చేసింది. ప్రజలనుండి దానికి మద్దతు లభించింది. అప్పటినుండి దేశంలోని కొన్ని సెక్షన్లు గోమాంసాన్ని తినకుండా వాటి రక్షణకోసం నడుం కట్టాయి. కాని దేశంలోనూ, ప్రపంచంలోనూ మెజారిటీ ఇప్పటికీ నాన్-వెజిటేరియన్లే.

అందరమూ నాన్‌వెజ్జులమే

సైన్సు ఈ విషయాన్నే మరో రకంగా చెబుతోంది. ప్రపంచంలో ఎక్కడా పూర్తి వెజిటేరియన్లు ఉండబోరు. ఎందుకంటే మానవ శరీరనిర్మాణానికి కావలసిన కొన్ని రకాల అమైనో ఆమ్లాలు కేవలం జంతువుల్లో మాత్రమే లభిస్తాయి. అందువల్ల మనిషి శరీరం పెరగాలంటే అతను కచ్చితంగా జంతుసంబంధమైన ఆహారం తీసుకోవలసిందే. మనిషి సహజంగా మాంసాహారజీవి గనుకనే అతని శరీరనిర్మాణం దానికి అనుగుణంగా ఉంది. మాంసాహారుల్లోమాత్రమే ఉండే కోరపళ్లు మనిషిలో కూడా ఉంటాయి. పూర్తి శాఖాహార జీవుల జీర్ణాశయ నిర్మాణానికీ, మనిషి జీర్ణాశయ నిర్మాణానికి తేడా ఉంటుంది. పుట్టిన పిల్లాడికి తల్లిపాలు లేకపోతే ఎదుగుదల ఉండదు. తల్లిపాలుకాకపోతే ఇతర పాలు, పాలపదార్థాలు కావాల్సిందే. అలాగే మనలో చాలామంది శాఖాహారులుగా చెప్పుకునేవారు కూడా పాలు, పెరుగు, వెన్న, నెయ్యి వంటి జంతుసంబంధ పదార్థాలు తీసుకోకపోతే బతుకు సాగదు.

అ సమస్య ఉందిగనుకనే పాలు, పెరుగు, నెయ్యి వగైరాలను అవి 'శాఖ'లనుండి రాకపోయినా శాఖాహారంగా పరిగణిస్తున్నారు. సమాజంలో పాలు, పాలపదార్థాలు సమృద్ధిగా లభించనివారు అన్నిరకాల మాంసాలపై ఎక్కువగా ఆధారపడతారు. గిరిజనుల్లో ఇది మరీ కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇతర మాంసాలు తిననివారు పాలు, పాలపదార్థాలపై ఎక్కువ ఆధారపడతారు. ఈ మధ్య చాలామంది కోడిగుడ్డును కూడా శాఖాహారంగా పరిగణిస్తున్నారు. ఇది మంచి పరిణామమే.

మరీ తినడం...అస్సలు తినకపోవడం...

మాంసాహారం శరీరానికి మంచిదికాదనే వాదనకూడా సరైందికాదు. నిజానికి ఇంతకు ముందే చెప్పినట్లు మనిషి మాంస సంబంధమైన ఆహారం లేందే బతకలేడు. అదే సమయంలో మాంసాహారం ఎక్కువైనా సమస్యే. కొవ్వు ఎక్కువై మనిషికి అనేక రోగాలు వస్తాయి. అమెరికాలోనూ, ఇతర పాశ్చాత్య దేశాల్లోనూ తిండిగింజలను పశువులకు పెట్టి వాటి మాంసాన్ని తాము తింటున్నారు. ఆహారంలో తృణధాన్యాల శాతం తగ్గి, మాంసాహారం పెరిగితే అభివృద్ధికి చిహ్నంగా భావిస్తున్నారు. అయితే ఈ అభివృద్ధి కొన్ని సమస్యలను కూడా సృష్టిస్తోంది. అధికబరువు, కొవ్వు సంబంధ వ్యాధులు పెరిగిపోతున్నాయి. పేద దేశాల్లోని, పేద ప్రజల్లో పరిస్థితి దీనికి విరుద్ధంగా ఉంది. ఇక్కడ మాంసకృత్తులు తగినంతగా లభించక నూటికి యాభై మందికి పైగా ప్రజలు పౌష్టికాహారలోపంతోనూ, దాని వల్ల వచ్చే అనేక వ్యాధులతోనూ బాధపడుతూ, చనిపోతూ ఉన్నారు. మరోవైపు వెజిటేరియనిజం అనే సంప్రదాయంకూడా అనేక కుటుంబాల్లో, ముఖ్యంగా మహిళల్లో పౌష్టికాహార లోపానికి కారణమవుతోంది. అందువల్ల మాంసం మరీ ఎక్కువతినడం ఎంత నష్టమో అది లేకపోవడమూ అంతే నష్టం. సమతుల్య ఆహారం ఎంతైనా మంచిది.

ప్రయోగశాలలో పెంచిన శాఖాహార మాంసాన్ని ఆసక్తిగా చూస్తున్న దృశ్యం

మాంసపు తోటలొస్తున్నాయ్...!

వెజిటేరియన్లూ మాంసం తినాలంటే వెజిటేరియనిజం అనేది అడ్డొస్తుంది కాబట్టి 'వెజిటేరియన్ మాంసం' ఉత్పత్తికి నడుంకట్టారు శాస్త్రవేత్తలు. ప్రస్తుతం జీవశాస్త్ర పరిశోధకులు చేస్తున్న కృషి గనుక ఫలిస్తే - రుచి, శుచి, సౌలభ్యం అన్ని గుణాలూ కలగలిసి 'వెజిటేరియన్ మాంసం' రానున్న కాలంలో భోజనపళ్లాలన్నిటినీ ఆక్రమిస్తుందని బ్రిటిష్ జీవశాస్త్రవేత్త బ్రియాన్ జె. ఫోర్డ్ అంటున్నారు. "ది ఫ్యూచర్ అఫ్ ఫుడ్" అని దీనిపై ఆయన ఒక పెద్ద పుస్తకమే రాశారు.

జంతు శరీరంలోని కండర కణాలను తీసి లాబరేటరీలో 'సెల్ కల్చరింగ్' ద్వారా మాంసం కండల్ని ఉత్పత్తి చేస్తారు. అంటే లేబరేటరీలో ఒక కండర కణం తనలాంటి కణాలను ఉత్పత్తి చేసుకునేట్లు చేయడం ద్వారా మాంసాన్ని ఉత్పత్తి చేస్తారన్నమాట. దీనికి జంతువులను తెచ్చి పెంచక్కరలేదు, పోషించక్కరలేదు. జంతువులను నరకక్కరలేదు, రక్తంతో పనేలేదు, కనుక ఫారమ్ కోడిగుడ్డు మాదిరిగానే ఇది కూడా కచ్చితంగా 'శాఖాహార మాంసమే' అవుతుందంటున్నారు ఫోర్డు. మన ఇళ్ల పెరళ్లలో తోటకూర, బచ్చలికూర మాదిరిగా మాంసం కండలు పెంచుకునే రోజులు ఇంకా చాలా దూరంగానే ఉన్నా ప్రస్తుతానికైతే మన వద్ద సాంకేతి పరిజ్ఞానం ఉందంటున్నారాయన. ప్రస్తుతం ప్రయోగశాలల్లో ప్రయోగాత్మకంగా చేస్తున్న జీవకణ కల్చరింగును ఉపయోగించుకుని బర్గర్లు, సాస్‌లకు కావలసిన మాంసాన్ని ఇప్పటికిప్పుడు తయారు చేయవచ్చునంటున్నారు. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) కోసం టౌరో బయో ఇంజినీరింగ్ కళాశాలకు పరిశోధకులు సముద్ర చేపమాంసాన్ని బయోఇంజినీరింగ్ ద్వారా పరిశోధనాశాలలో ఉత్పత్తి చేశారు. "ఆ చేప మాంసాన్ని మేం వండాం కూడా. అచ్చం మామూలు చేపమాంసం లాగే ఉంది" అని ఈ కళాశాలకు చెందిన ఇంజినీర్ ఒకరు చెప్పారు. నాసా వారు దాన్ని తినడానికి పనికొచ్చే మాంసంగా ఇంకా నిర్ధారించాల్సిఉంది. అయితే ప్రస్తుతం నాసావంటి సంస్థలు మాత్రమే ఇలా ఉత్పత్తి అయిన మాంసం ధర భరించగలవు. పారిశ్రామిక స్థాయిలో కల్చర్డ్ మాంసం ఉత్పత్తిచేయడానికి ఇంకా చాలా కాలం పట్టవచ్చు.

కొత్త పుస్తకాలు

పిల్లల భాష

పిల్లలభాష అంటే మాతృభాషలో విద్యాబోధన అని కానీ, వారు అభ్యసించబోయే విద్యావిధానంలోని భాషా మాధ్యమానికి సంబంధించిన అధ్యయనరీతులని కానీ ఊహిస్తే పొరపాటే. ఇవి ఏవో ఒక ప్రత్యేక భాషా బోధనకు సంబంధించి కాకుండా పిల్లల జీవితంలో ఏ భాష అయినా నిర్వహించే పనులను తెలియజేసే పుస్తకం.

ఒక సమాజంలో భాషను ప్రయోజనకరంగా ఉపయోగించకపోతే ఆ మాట పెరుగుతున్న పిల్లలకు జాగ్రత్తగా వివరించడమూ, ఓపికగా వాదించడమూ అలవాటుకాదు. తల్లిదండ్రులుగాని, ఉపాధ్యాయులుగాని భాషను కేవలం పిల్లల్ని అదుపులో పెట్టడానికి మాత్రమే వినియోగిస్తే, పిల్లలు కూడా ఇతరుల్ని అదుపులో పెట్టే సాధనంగా మాత్రమే భాషను గుర్తిస్తారు. ఆజ్ఞలిస్తే తప్పు పనిచేయని వ్యక్తులుగా ఎదుగుతారు. "భాష అంటే మనం ఏమనుకుంటున్నాం" అనే అధ్యాయంలో పిల్లవాడి వ్యక్తిత్వాన్ని, అవగాహనలు, సామర్థ్యాలు, ధోరణులు, ఆసక్తులు, విలువలను భాష ఏవిధంగా రూపొందిస్తుందన్న విషయాల్ని ఆసక్తికరంగా ఉదాహరణలతో తెలియజేసిన విధానం బాగుంది. పిల్లలు పాఠశాలలో మాట్లాడడం తప్పుగా భావిస్తుంటారు. కేవలం విరామసమయంలోనూ, ఉపాధ్యాయుడికి ముఖ్యమైన విషయాలను చెప్పడానికి మాత్రమే వాళ్ళను మాట్లాడనిస్తారు. ఇటువంటి దృక్పథం మన అభ్యసనానికి ఒక సాధనంగా సంభాషణా ఉపయోగాన్ని మనం నిర్లక్ష్యం చేసినట్లే. చిన్న పిల్లలకు మాట్లాడుకునే స్వేచ్ఛలేని బడి వ్యర్థం. సంభాషణ అనేది అభ్యసనాన్ని దృఢం చేసుకోవడానికి ముఖ్యసాధనంగా గుర్తించాలి అని రెండవ అధ్యాయంలో ఉంటుంది. లోక వ్యవహారాలలో భాషను ఉపయోగించడంలో పిల్లవాడి సామర్థ్యాన్ని పెంపొందించడానికి రూపొందించిన రకరకాల కార్యక్రమాలను ఈ అధ్యాయంలో చూడవచ్చు. చదవడం నేర్పడానికి ఒక నిర్దుష్టమైన పద్ధతి అంటూ లేదు. ప్రతి పద్ధతికి ఏవో పరిమితులున్నాయి. ఒకసారి మనం పఠనాన్ని, పుస్తకాన్ని పిల్లవాడికి విజయవంతంగా పరిచయం చేసింతర్వాత పిల్లవాడు సాధించే విజయాలకు అంతు అనేది ఉండదు. లక్షలాదిమంది పిల్లల్లో లేఖనాన్ని ఒక యాంత్రిక నైపుణ్యంగా నేర్చుకుంటున్నారు. ఈ పరిస్థితి పోవాలంటే మనం లేఖనాన్ని సంభాషణకు కొనసాగింపుగా పరిచయం చేయాలి. చివరి అధ్యాయంలో ప్రాథమిక పాఠశాలలోని వాస్తవికమైన పాఠ్యపుస్తకాలు, స్థల వినియోగం, పరీక్షల అవసరాలు గురించి ఆలోచించాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. వివిధ అంశాల్ని పరిచయం చేస్తూ ఎంతో మనోరంజనంగా, పిల్లలు నేర్చుకునే ప్రక్రియలో ఎలా సహాయపడవచ్చో వివరిస్తారు. ఈ పుస్తకానికి డి. చంద్రశేఖరరెడ్డి చేసిన అనువాదం స్వతంత్ర రచనను మరిపిస్తుంది. ఈ పుస్తకం ఉపాధ్యాయులకు, బాల్వాడి, అంగన్‌వాడి కార్యకర్తలకు, స్వచ్ఛంద సంస్థల్లో పనిచేసే వివిధ శ్రేణి టీచర్లకు, తల్లిదండ్రులకు మార్గదర్శిలా ఉపయోగపడుతుంది.

"పిల్లలభాష - ఉపాధ్యాయుడు"
కృష్ణకుమార్, ముద్రణ మరియు
ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్.
వెల : 25/- , పేజీలు: 68.

- కె.పి. అశోక్‌కుమార్

మానవతా విలువలను నిర్దేశించే 'స్రవంతి'

కథారచయిత సి.ఎన్. చంద్రశేఖర్ ఊహోత్మక 'స్రవంతి' నుండి జాలువారిన తొలి నవలే ఈ 'స్రవంతి'. తన రెండు కథాసంపుటాలతో చక్కని, చిక్కని కుటుంబ తరహా కథలను సృష్టించి, పాఠకులను మెప్పించాడు చంద్రశేఖర్. 'స్రవంతి' నవలనూ అదే తరహాలో ఏ విధమైన విసుగూ కలిగించని తనదైన శైలిలో నడిపించాడు.

స్రవంతి బ్యాంక్ ఉద్యోగంలో జాయినవుతుంది. కొత్త పరిసరాల మధ్య బిక్కుబిక్కుమంటూ ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆమెకి అదే బ్యాంక్‌లో పని చేస్తూ, మంచి వ్యక్తిత్వమున్న వాడిగా గుర్తింపు సంపాదించుకున్న 'మనోజ్' కొండంతండగా నిలుస్తాడు. ఉండడానికి తమ ఇంట్లోని పక్క పోర్షన్ అద్దెకిస్తాడు. అతని కుటుంబ సభ్యులందరూ 'స్రవంతి'ని స్వతం మనిషిలా చూసుకుంటాడు. కొత్త ప్రాంతమన్న భయం లేకుండా హాయిగా గుడుపుతున్నానని అనుకుంటుంది స్రవంతి. ఆ సమయంలో ఆమె చిన్ననాటి స్నేహితురాళ్లు మనోజ్ గురించి ఆమె మనస్సులో కొన్ని సందేహాలు రేకెత్తిస్తారు. ఆమెను భయాందోళనలకు గురి చేస్తారు. దాంతో స్రవంతి ఆనందం పటాపంచలవుతుంది. ఆమె ప్రతిక్షణమూ భయాందోళనలకు గురవుతుంది. ఎవర్ని నమ్మాలో, ఎవర్ని నమ్మకూడదో తెలియని అయోమయ స్థితిలో పడిపోతుంది. చివరికి నిజానిజాలు తెలుసుకుంటుంది. తనకు సహాయపడే వ్యక్తిని అనుమానించినందుకు పశ్చాత్తపపడుతుంది.

నవల మొదటి నుండి చివరి వరకు బ్యాంకు ఉద్యోగుల వాతావరణం మధ్య సాగుతుంది. ఫలితంగా ఉద్యోగుల సాధకబాధలు మనకీ నవల్లో కళ్లకు కట్టినట్లు కనబడతాయి. ఈ నవలారచయితా బ్యాంకు ఉద్యోగి కావటం, ఈ నవల్లోని ప్రధాన పాత్ర 'మనోజ్' బ్యాంక్ ఉద్యోగి కావటం, ఆయన వ్యక్తిత్వం, అనుభవాలు, ఈ నవలలో చేర్చి అందించినట్లుగా తోస్తోంది. ఇదొక కమర్షియల్ నవలనుకునేకంటే, బ్యాంక్ ఉద్యోగుల సమస్యల తోరణాన్ని ఆవిష్కరించే నవలగా చెప్పుకోవచ్చు. మంచితనపు పరిమాణాలు, మానవత్వపు విలువలను నిర్దేశించే నవలగా పేర్కొనవచ్చు. ఈ నవలకు ప్రసిద్ధ రచయిత కె.ఆర్.కె. మోహన్ రాసిన ముందుమాటలో 'నవల'కు నిర్వచనం ఇవ్వటం బాగుంది.

స్రవంతి
సి. ఎన్. చంద్రశేఖర్
వెల 50/-
పేజీలు :110
ప్రతులకు:
విశాలాంధ్ర, ప్రజాశక్తి అన్ని బ్రాంచీలలోనూ, నవయుగ, నవోదయ, బుక్‌లింక్స్‌లలో దొరుకును

మొక్కజొన్న వడలు

కావలసిన వస్తువులు

మొక్కజొన్న గింజలు	:	రెండు కప్పులు
పెద్ద ఉల్లిపాయ	:	ఒకటి
పచ్చిమిర్చి	:	నాలుగు
జీలకర్ర	:	ఒక టీ స్పూన్లు
కరివేపాకు	:	నాలుగు రెబ్బలు
ఉప్పు	:	తగినంత
నూనె	:	వేయించడానికి

తయారుచేసే విధానం

ఇప్పుడు మొక్కజొన్న కండెలు మార్కెట్‌లో బాగా దొరుకుతున్నాయి. వాటిని మరీ ముదురు, మరీ లేత కాకుండా ఒక మాదిరిగా ఉన్న వాటిని ఏరి తీసుకోవాలి. వాటి గింజలను వలుచుకొని గారెల పిండిలా మెత్తగా రుబ్బుకోవాలి. అందులో ఉల్లిపాయ, పచ్చి మిర్చి ముక్కలను కూడా వేసి కచ్చా పచ్చాగా రుబ్బాలి. తోడిన తరువాత పిండిలో జీలకర్ర, కరివేపాకు, ఉప్పు కలుపుకోవాలి. బాండీలో నూనె పోసి కాగిన తరువాత రుబ్బిన పిండిని చిన్న చిన్న వడలుగా చేసి నూనెలో వేసి దోరగా వేయించాలి. ఇవి రుచికి రుచీ, ఆరోగ్యానికి ఆరోగ్యం కూడా.

రుచి

స్వీట్ చెకోలీలు

కావలసిన వస్తువులు

గోధుమ పిండి	:	ఒక కప్పు
బెల్లం తురుము	:	అరకప్పు
గసగసాలు	:	రెండు టీ స్పూన్లు
ఏలకుల పొడి	:	ఒక టీ స్పూన్
కొబ్బరి తురుము	:	రెండు టీ స్పూన్లు
నెయ్యి	:	ఒక టీ స్పూన్

తయారుచేసే విధానం

గోధుమ పిండిని కొంచెం నీరు పోసి పూరీ పిండిలా కలిపి పెట్టుకోవాలి. నాలుగు కప్పుల నీరు, బెల్లం వేసి నీళ్ళను మరిగించి స్టౌ తగ్గించి ఉంచాలి. గసగసాలను లైట్‌గా వేయించి తీసి పొడి చేసి కొంచెం నీళ్ళు వేసి పేస్టు చేసి ఉంచాలి. తడిపిన పిండిని చిన్న ఉండలుగా చేసుకొని పూరీ మాదిరిగా గుండ్రంగా చేసి మనకు నచ్చిన ఆకారంలో ముక్కలుగా కోయాలి. మరుగుతున్న నీళ్ళలో ఒక టీ స్పూన్ నెయ్యి వేసి తరువాత ఈ గోధుమ పిండి ముక్కలను వేసి ఉడికించాలి. తరువాత ఏలకుల పొడి, గసగసాల పేస్టు, కొబ్బరి తురుము వేసి గరిట జారుడుగా ఉండగానే దించాలి. ఇది వేడిగా తిన్నా, చల్లారినాక తిన్నా రుచిగా ఉంటుంది.

మార్పు

శాఖమూరి శ్రీనివాస్

వీరయ్య పెద్ద గజదొంగ. అతనంటే చెర్లపల్లి గ్రామం చుట్టుపక్కల పదిమైళ్ల వరకు హడల్. వీరయ్య ఎన్నో దొంగతనాలు, దోపిడీలు చేశాడు. అయితే... వున్నట్టుండి ఓసారి వీరయ్య ఆలోచనలో పడ్డాడు. చనిపోయాక అందరూ తనను తిట్టేవారేకదా అనిపించింది. మారిపోయి మంచివాడిగా పేరు తెచ్చుకోవాలనుకున్నాడు.

దోచిన సొమ్మంతా రహస్యంగా ఓ చోట దాచి హిమాలయాలకు వెళ్లాడు. ఎన్నో రోజులు తపస్సు చేశాడు. దొంగతనాలు చేయకూడదని, మంచిపనులు చేయాలని గట్టిగా నిర్ణయించుకుని తిరిగి వచ్చాడు. మారిన దుస్తులు, పెరిగిన గడ్డంతో గ్రామంలో ఎవరూ అతణ్ణి గుర్తుపట్టలేదు. మంచిపేరు తెచ్చుకున్నాక తనెవరో చెబుదామనుకున్నాడు వీరయ్య.

ఒక ఇంటి దగ్గరకి వెళ్లి భిక్ష వెయ్యమన్నాడు. అది ధర్మయ్య శెట్టి ఇల్లు. ఆ శెట్టి భార్య బయటకు వచ్చి 'భిక్ష ఎందుకు స్వామీ! మీరు చిదానందంగారి శిష్యులు అయి వుంటారు. భోంచేద్దురు రండి' అని పిలిచింది. బాగా ఆకలిగా వుండడంతో వీరయ్య వెళ్లి భోజనానికి కూర్చున్నాడు. ఆమె ఓ బంగారుపళ్లెంలో రకరకాల ఆహారపదార్థాలు తెచ్చింది. వాటిని ఆత్రంగా తిన్నాక వీరయ్య దృష్టి బంగారు పళ్లెంపై పడింది. మనసును ఎంతగా అదుపులో వుంచుకుందామనుకున్నా కుదరడం లేదు. దొంగతనం చేయాలనిపిస్తోంది! చాలా కష్టంమీద ఆ ప్రయత్నాన్ని మానుకుని ఆమెకు కృతజ్ఞతలు చెప్పి బయటికి వచ్చాడు.

దారిలో నడుస్తున్నా బంగారుపళ్లెమే గుర్తుకు వస్తోంది. ఎదురైన ఒకరిద్దరు 'చిదానందంగారి శిష్యులులాగుంది' అనుకుంటూ నమస్కరించి వెళుతున్నారు. చిదానందం ఎవరో గొప్ప గురువని, ఆయనైతే తన దొంగబుద్ధిని మార్చగలడని భావించాడు వీరయ్య. ఎలాగో ఆయన చిరునామా తెలుసుకుని ఆయన ఆశ్రమానికి వెళ్లాడు వీరయ్య. ఆయనకు తన పరిస్థితిని వివరించాడు.

'అయితే కొద్దిరోజులు మాతోనే వుండు' అన్నాడు చిదానందం. ఆయన దగ్గర ఓ ఇరవైమంది శిష్యులున్నారు. వారు విద్య నేర్చుకోవడమేకాక గురువుగారితో కలిసి ప్రతి ఆదివారం గ్రామంలోకి వెళ్లేవారు. అక్కడ గ్రామస్థులు చెప్పుకున్న సమస్యలకు పరిష్కారాలు చెప్పేవారు. అంతేకాక తాము భిక్ష ద్వారా పోగేసిన ధనాన్ని బీద రైతులకు ఇచ్చేవారు. పైగా కొంతమందికి విద్య నేర్పేవారు.

కొన్నాళ్లపాటు వారితో తిరిగాక వీరయ్యకు కూడా వారి లక్షణాలు ఒంటబట్టాయి. సహాయం చేయడం అలవాటయింది.

ఒకనాడు, అందరినీ తీసుకెళ్లి తాను దాచిన నిధిని వెలికి తీశాడు. చిదానందం సలహాతో గ్రామానికి పనికివచ్చేలా ఖర్చుపెట్టాడు. ఇప్పుడు వీరయ్యకు దొంగతనం చెయ్యాలని అనిపించడంలేదు. వీరయ్య గజదొంగ అన్న విషయాన్నే ప్రజలు మర్చిపోయారు.